కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 291 విశాఖపట్నం, 06 సెప్టెంబరు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సమాజ నిర్మాణంతో పాటు దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పోటీ ప్రపంచంలో ఆధునికతకు అనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర తల్లిదండ్రులకంటే గొప్పదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం ఆంధ్రాయాని వర్సిటి కాన్వొకేషన్ హాల్ నందు ఏర్పాటు చేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ ముఖ్య అతిథిగాను, రాష్ట్ర మంత్రులు, బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్ నాథ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరచి ఉన్నతమైన స్థితిలో నిలపాలని నమ్మిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అని, ఆతని జన్మదిన వేడుకలను దేశ వ్యాప్తంగా గురు పూజోత్సవం (మిగతా 2లో)

ఏపీలో 11 మంది ఐపీఎస్ లు బదిలీ

ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం మరోసారి పోలీసు అధికారుల్ని బదిలీ చేసింది. 11 మంది ఐపీఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ సాధారణ పరిపాలన శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో పలువురు సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. వీరిని తాము పనిచేస్తున్న స్థానాల నుంచి వివిధ స్థానాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. వీరు త్వరలో కొత్త స్థానాల్లో విధుల్లో చేరబోతున్నారు.

ఇవాళ బదిలీ అయిన అధికారుల్లో విజిలెన్స్ అదనపు డీజి, విజిలెన్స్ శాఖకు ఎక్స్ అఫీషియో సెక్రటరీగానూ ఉన్న రవిశంకర్ ను వైజాగ్ సిటీ పోలీసు కమిషనర్ గా బదిలీ చేశారు. ఈ మేరకు వైజాగ్ సిటీ కమిషనర్ గా ఉన్న త్రివిక్రమ్ వర్మను అక్కడి నుంచి ఎస్పీఎఫ్ ఐజిగా పంపారు. అలాగే రైల్వేస్ అదనపు డీజిగా ఉన్న కుమార్ విశ్వజిత్ ను విజిలెన్స్ డీజిగా పంపారు. అలాగే విజిలెన్స్ శాఖకు ఎక్స్ అఫీషియో సెక్రటరీగానూ అదనపు బాధ్యతలు కేటాయించారు.

ఆక్టోపస్ ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ను వైఎస్సార్ జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు. వైఎస్సార్ జిల్లా ఎస్పీగా ఉన్న అన్బురాజన్ ను అనంతపురం ఎస్పీగా బాధ్యతలు అప్పగించారు. అలాగే అనంతపురం జిల్లా ఎస్పీగా ఉన్న కె. త్రినివాసరావును వైజాగ్ లా అండ్ ఆర్డర్ డీసీపీగా పంపారు. వైజాగ్ (మిగతా 2లో)

దేశంలో జీ-20 ఫీవర్

దేశంలో క్రికెట్ అభిమానులకు టీ-20 ఫీవర్ గురించి తెలుసు. వివిధ దేశాల ఆటగాళ్లు దేశంలోని వివిధ నగరాలు లేదా రాష్ట్రాల తరపున ఆడుతూ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగిస్తుంటారు. కానీ ఇప్పుడు దేశంలో జీ-20 ఫీవర్ నడుస్తోంది. అవును.. జీ-20 శిఖరాగ్ర సదస్సుకు భారతదేశం వేదిక కావడమే ఇందుకార్యరణం. పైగా ఈ ఏడాది భారతదేశమే జీ-20 అధ్యక్ష బాధ్యతల్లో ఉండడం మరో విశేషం.

జీ-20 అంటే ఏంటి?

జీ-20 అంటే ప్రపంచంలోని అగ్రరాజ్యాల సమాహారం. గ్రూప్-20 కి సంక్షిప్త నామమే జీ-20. ప్రపంచీకరణ అనంతరం 1999లో ఏర్పడ్డ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో 19 అగ్ర రాజ్యాలు, యురోపియన్ యూనియన్ కలిసి పరస్పరం సహకరించుకోవడం కోసం ఈ గ్రూప్‌ను ఏర్పాటు చేశాయి. అగ్రరాజ్యాలుగా పేరొందిన అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, జపాన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలతో పాటు యురోపియన్ యూనియన్‌లోని సభ్య దేశాలు ఇందులో భాగంగా ఉన్నాయి. అంటే ప్రపంచ జీడీపీలో 85%, జనాభాలో దాదాపు 70 శాతం కలిగిన దేశాల సమాహారమే ఈ జీ-20. ప్రపంచంలోనే జరిగే వ్యాపార, వాణిజ్య కార్యాకలాపాల్లో 75% (మిగతా 2లో)

ఏపీల్లో విస్తారంగా వర్షాలు..!

వాయువ్య బంగాళాఖాతం ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దక్షిణ ఒడిస్సా ఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకొని బంగాళా ఖాతంలో కేంద్రీకృత మైఉంది. దీనికి తోడు అల్పపీడనం ఉన్న ప్రాంతంలోనే 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. మరోవైపు ఆవర్తనం నుంచి తెలంగాణ మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అల్పపీడనానికి అనుబంధంగా రుతుపవన ద్రోణి బలపడింది.

వాతావరణ శాఖ

విస్తారంగా వర్షాలు. అలర్ట్ ఈ జిల్లాల్లో.

అల్పపీడన ప్రభావంతో రెండు రోజులపాటు ఏపీకి భారీ వర్ష సూచన (మిగతా 2లో)



క్రెడాయి ఆధ్వర్యంలో గురుపూజోత్సవంలో పాల్గొన్న నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): క్రెడాయి ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవంలో ముఖ్య అతిథిగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పాల్గొన్నారు. మంగళవారం ఆమె ఆరిలోవలోని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలల్లో జరిగిన గురుపూజోత్సవంలో పాల్గొని మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ (మిగతా 2లో)

జిల్లాలో 103 మందికి కారుణ్య నియామకాలు అందజేత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీగా, నిస్వార్థంగా అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ఉత్తర్వులను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అభ్యర్థులకు కలెక్టర్ అందజేశారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో సాధారణ కారుణ్య నియామకాలు క్రింద 70 మందికి, రెవెన్యూ శాఖ 9 మందికి, గ్రామ సచివాలయాలు 3 , ఆర్టీసీ 21 మంది , రెవెన్యూ శాఖలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టులు 43 మొత్తం 146 మందికి నియామక పత్రాలు (మిగతా 2లో)

చంద్రయాన్-3 సక్సెస్‌లో కీలకమైన ముగ్గురు శాస్త్రవేత్తలు ..?

ప్రపంచం మొత్తం భారత్ వైపు చూసేలా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ - ఇస్రో కీలకమైన క్లిష్టమైన ప్రయోగాలను చేస్తోంది.. అందులో చంద్రయాన్ 3 సక్సెస్‌తో భారత్ మొత్తం గర్వంగా ఫీలయింది.. ఇస్రో శాస్త్రవేత్తలు సమిష్టి కృషితో చంద్రయాన్ 3 చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా ల్యాండింగ్ చేయడమే కాకుండా అనుకున్న దానికంటే మెరుగ్గా పనిచేసింది.. ఇంకా పని చేస్తుంది కూడా.. వాస్తవానికి ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 లోని రోవర్, ల్యాండర్ 14 రోజులు మాత్రమే పనిచేస్తాయని ప్రకటించారు.. కానీ ఇకపై కూడా రోవర్ పనిచేస్తుందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. చంద్రుడిపై అనేక దేశాలు ప్రయోగాలు చేశాయి. కానీ ఇప్పటి వరకు దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన దేశం భారత్ మాత్రమే.. అలాంటి క్లిష్టమైన, కీలకమైన ప్రయోగంలో ముగ్గురు శాస్త్రవేత్తల పాత్ర ప్రధానంగా చెప్పుకోవాలి.. ఆ ముగ్గురు కూడా తెలుగు వారు కావడం గొప్ప విషయంగా రెండు రాష్ట్రాల ప్రజలు గర్విస్తున్నారు..

వల్లూరు ఉమామహేశ్వరరావు- చంద్రయాన్ 3 ఆపరేషన్ మేనేజర్

వల్లూరు ఉమామహేశ్వరరావు ఖమ్మం జిల్లాకు చెందినవారు. నర్సరీ నుంచి నాలుగవ తరగతి వరకు ఖమ్మంలో చదివారు. 5 నుంచి 7 వరకు మామిళ్లగూడెం పాఠశాలలో చదివారు.. 8 నుంచి పది వరకు న్యూ ఎరా స్కూల్ ఖమ్మంలో విద్యనభ్యసించారు. ఉమామహేశ్వరావు పదవ తరగతిలో 600 మార్కులకు గాను 534 మార్కులు సాధించారు. 2007 నుంచి 2009 వరకు ఇంటర్మీడియట్ చదివారు. ఇంటర్‌ను విజయవాడలోని శ్రీ చైతన్య రామన్ భవన్‌లో చదవగా.. వెయ్యి మార్కులకు గాను 955 మార్కులు సాధించారు. 2009 నుంచి 2013 (మిగతా 2లో)

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
పరమ గురువుల దివ్యాశీస్సులతో



కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
ప్రజ్ఞా శ్రీశ్రీశ్రీ 1011 బర్రాసీ దాదాజీ
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ జి.కె.గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

"హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన"
కార్యక్రమానికి స్వాగతం
బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారి ఆధ్వర్యంలో
శ్రీ కందాళ వేంకటసత్యశ్యామ్, శ్రీమతి అరుణ గాయిత్రి దంపతుల సంకల్పంతో
జరుగుతున్న కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో భాగంగా
తేది : 10-09-2023 ఆదివారం ఉదయం 8 గంటల నుండి
శ్రీ ఆకొండి వెంకట్రావు మాస్టారు గారి ఆధ్వర్యంలో
(కీ॥శే॥ ఐ.వి.ఎల్. శాస్త్రిగారి శిష్యులు)
చింతామణి గణపతి భజనమండలి, విశాఖపట్నం వారిచే

దత్త పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ
(శ్రీమతి పూరుగంటి రత్నమాల, శ్రీమతి ప్రయాగ అన్నపూర్ణ, శ్రీమతి పుల్లాబట్ల సరస్వతి, శ్రీమతి పుల్లాబట్ల రామలక్ష్మి, శ్రీమతి సుసర్ల కళ్యాణి, శ్రీమతి కందర్ప భగవతి) గార్ల నేతృత్వంలో
దత్తపీఠం, ఉత్తర పీఠాధిపతి, శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ
భక్తులచే 108 మార్లు హనుమాన్ చాలీసా పఠించబడును.
వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, యమ్.వి.పి.కోలని, విశాఖపట్నం.
జ్యోతి ప్రజ్వలన
శ్రీమతి గుమ్ములూరి శారదా సుబ్రహ్మణ్యం గారు
(ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసులు)
అందరూ విచ్చేసి ఈ భగవత్ కార్యక్రమంలో పాల్గొని గురుకృప, శ్రీ సీతారాముల అనుగ్రహము మరియు హనుమంతుని ఆశీస్సులు పొందగలరని ఆశిస్తూ....

శ్రీమతి కొడుకుల కృష్ణవేణి
శ్రీ పి. దుర్గారావు గారు
కీ॥శే॥ ఐ.వి.ఎల్. శాస్త్రిగారి శిష్య బృందం
ఆహ్వాన సంఘం
డి.శ్రీనివాస్
వి.వి.అదినారాయణ మూర్తి
మారుతి (సువర్చల అభయ మారుతీ పీఠం)
శ్రీమతి తటవర్తి శిరీష శ్రీరామ్
(సంపాదకులు : విశాఖ సమాచారమ్)
వివరములకు :
శ్రీ మతి అరుణ గాయత్రి సెల్: 9160885953
మధ్యాహ్నం 1 గంట నుండి అన్నప్రసాద వితరణ

పిడుగుపాటుతో సెల్‌ఫోన్ పేలి యువకుడి దుర్మరణం

గొలుగొండ: పిడుగుపాటు కారణంగా జేబులో ఉన్న సెల్‌ఫోన్ పేలి అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జోగంపేటలో సోమవారం సాయంత్రం నూదివరపు జయంత్ (23) మరణించారు. మరో యువకుడితో కలిసి పాతమల్లంపేట నుంచి స్వగ్రామం వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడ్డ యువకుడికి ప్రాణాపాయం తప్పింది.

ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అక్కపల్లి వద్ద ప్రవహిస్తున్న లోతు వాగులో పడి మోటార్‌సైకిల్‌పై వెళుతున్న తురిమెళ్లకు చెందిన మహ్మద్ ఖాశిం కొట్టుకుపోయారు. ఆయన ద్విచక్ర వాహనంపై గ్రామాలకు వెళ్లి కూరగాయలు విక్రయిస్తుంటారు. గజఈతగాళ్లు గాలించినా అచూకీ దొరకలేదు.

2న పెళ్లి.. 4న మృత్యుఒడి

మృత్యువుతో పోరు: వెంకటేశ్

సిద్దిపేట గ్రామీణ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన నారోజు నిరంజన్(38) సిద్దిపేటలోని ఇందిరా నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేసేవారు. ఈ నెల 2న నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన యువతిని వివాహం చేసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం సిద్దిపేటలో రిసెప్షన్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో వేకువజామున 4 గంటల ప్రాంతంలో ఇంటి దాబాపైకి ఎక్కిన నిరంజన్... ఫంక్షన్ హాల్‌కు వంట సామగ్రి తరలింపు విషయమై స్నేహితుడితో ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలో ఇంటికి అలంకరించిన దీపాలకు అనుబంధంగా ఉండే తీగల చుట్ట(జే-వైర్)ను తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందారు. వర్షంతో చిత్తడిగా ఉండటంతో షాక్ తీవ్రత పెరిగిందని భావిస్తున్నారు. నిరంజన్‌కు నలుగురు అక్కాచెల్లెళ్లు ఉండగా అందులో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులే. 2005లో ఆయన కూడా స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. భౌతికశాస్త్రంలో ప్రయోగపూర్వక విద్యకు ప్రాధాన్యమిచ్చే ఆయన్ను అందరూ సైంటిస్ట్ సార్ అంటూ పిలిచేవారు. నిరంజన్ మరణ వార్త విని సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు టవన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు.

షిమిలిగూడ-అరకు-గోరాపూర్ యొక్క సిఆర్ఎస్ తనిఖీ కొత్తగా వేయబడిన డబుల్ లైన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): షిమిలిగూడ-అరకు-గోరాపూర్ సెక్షన్ మధ్య కొత్తగా నిర్మించిన 21.619 కిలోమీటర్ల డబుల్ లైన్‌ను 5.9.23న సౌత్ ఈస్టర్న్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ ఏఎం చౌదరి కృష్ణంగా పరిశీలించారు.

సౌరభ్ ప్రసాద్, డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్టెయిర్‌బీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. శ్రీనివాసరావు, చీఫ్ ఇంజనీర్, కె. ధనుంజయరావు తనిఖీలో రైల్వే సేఫ్టీ కమిషనర్‌తో పాటు చీఫ్ బ్రిడ్జి ఇంజనీర్ రాజ్‌కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

కొత్తగా వేయబడిన విభాగం 60 కిలోల పట్టాలతో వేయబడింది, ఆరు ప్రధాన వంతెనలు మరియు 44 చిన్న వంతెనలు 25టి యాక్సిల్ లోడ్‌కు అనుగుణంగా నిర్మించబడ్డాయి. తనిఖీ విజయవంతంగా పూర్తయింది, స్పీడ్ ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించబడ్డాయి మరియు పూర్తి స్థాయి కమీషన్‌ను చేపట్టడానికి అనుమతి పొందింది.

ఇది కొత్తవలస-కోరాపుట్-కిరండుల్ లైన్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగం. 67.54 కి.మీల డబ్లింగ్ ఇప్పటికే ప్రారంభించబడింది మరియు సిఆర్ఎస్ ఈ రోజు తన తనిఖీ తర్వాత కమీషన్‌ను చేపట్టడానికి మరో 21.619 కిమీలకు అధికారం ఇచ్చింది.

నిర్మాణ సంస్థ యొక్క సివిల్ ఇంజనీరింగ్, సిగ్నల్ & టెలికాం మరియు ఎలక్ట్రికల్ విభాగాలు వాల్టెయిర్ డివిజన్ దగ్గరి సమన్వయం మరియు కార్యకలాపాలు మరియు ట్రాఫిక్ ప్లానింగ్‌లో చాలా కష్టపడి పని చేసిన తర్వాత ఇది సాధించబడింది.

పనిలో కఠినమైన భౌగోళిక ఆకృతి, గట్టి రాక్ కటింగ్, నిటారుగా ఉన్న ప్రవణతలు మరియు వంపులు మొదలైనవి ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, స్టేషన్ యార్డ్‌లు, హై లెవల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు వంతెనల వద్ద ఏర్పాటు చేయబడిన కొత్త క్రాస్ ఓవర్‌లతో సహా అనేక ట్రాఫిక్ సౌకర్యాలు కూడా ఈరోజు నిర్మించబడ్డాయి మరియు తనిఖీ చేయబడ్డాయి.

పంచాంగం

బుధవారం 06-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

తిథి : బ. సప్తమి రా. 07.53
నక్షత్రం : కృత్తిక ప. 02.39
వర్జ్యం : లేదు

లంచం ఇస్తేనే పింఛను

తనకు మంజూరైన పింఛను ప్రతులను చూపుతున్న వెంకయ్య

పీసీపల్లి, : పూర్తి పింఛను ఇవ్వకపోవడమే కాకుండా ప్రస్తుతం లబ్ధిదారును బెదిరించిన ఘటనిది. బాధిత వృద్ధుడు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం వెంగళాయపల్లికి చెందిన ఏరువ వెంకయ్యకు కరోనా సమయం వరకు వృద్ధాప్య పింఛను వచ్చేది. అప్పట్లో ఆనారోగ్య కారణాల వల్ల మూడు నెలలు పింఛను తీసుకోకపోవడంతో నిలిచిపోయింది. ఆయన ఆరోగ్యం బాగాలేక హైదరాబాద్‌లోని బంధువుల ఇంటివద్ద ఉంటూ చికిత్స చేయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. మీకు పింఛను మంజూరైంది.. త్వరగా వచ్చి తీసుకోకపోతే మళ్లీ రద్దవుతుందని వాలంటీరు మనిషాను వృద్ధుడికి చెప్పారు. దీంతో ఆయన ఆరోగ్యం సహకరించకున్నా ఈ నెల 2న గ్రామానికి వచ్చారు. అక్కడ నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని దివాకరపల్లిలో ఉన్న వాలంటీర్ మనిషాను పింఛను ఇవ్వాలని కోరారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖరరెడ్డి వెబితేనే డబ్బులు అందజేస్తామని వాలంటీరు తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదిస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. నిలదీయడంతో పింఛను ఇవ్వాలని వాలంటీరుకు సూచించారు. దివాకరపల్లిలో ఉన్న వాలంటీరు ఇంటి వద్దకు సోమవారం వెళ్లక సాయంత్రం వరకు పింఛను డబ్బులు ఇవ్వకుండా తాళ్ళూరు చేశారు. అనంతరం వేలిముద్రలు (బయోమెట్రిక్) వేయించుకుని రూ.1200 ఇచ్చారు. మిగతా రూ.1,550 మాత్రం పింఛను మంజూరు చేసిన అధికారులకు ఇవ్వాలని చెప్పి ఆ డబ్బులు ఇవ్వలేదు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీకు చేతనైంది చేసుకోండని వృద్ధుడిని వాలంటీరు బెదిరించారు. ఈ విషయమై ఎంపీడీవో శ్రీనివాసులుకెత్తికి బాధితుడు ఫిర్యాదు చేశారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

విద్యుద్ఘాతంతో తండ్రీ కొడుకుల మృతి

మృతిచెందిన తండ్రీకుమారులు రాజేందర్, అంజ

విద్యుదాఘాతాలు రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. ఓ ఘటనలో అప్పుడే విధులు ముగించుకొని ఇంటికొచ్చిన వ్యక్తి కొద్దిసేపటికే విగతజీవిగా మారగా.. అయన్ను రక్షించే క్రమంలో తనయుడూ ప్రాణాలు కోల్పోయారు. మరో ఘటనలో రెండు రోజుల క్రితమే వివాహం చేసుకొని కొత్త జీవితం ఆరంభించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మరికొద్ది గంటల్లో రిసెప్షన్‌కు సిద్ధమవుతుండగా అంతలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల సిమెంట్ కంపెనీలో ఎడ్ల రాజేందర్(50) సైబేరు సెక్యూరిటీగార్డుగా పని చేసేవారు. కంపెనీ క్వార్టర్‌లోనే కుటుంబంతో కలిసి ఉండేవారు. సోమవారం ఉదయం విధులకు వెళ్లి.. సాయంత్రం ఇంటికి చేరుకోగానే నీటితో ముఖం శుభ్రం చేసుకున్నారు. ఇంటి బయట దండెంపై ఉన్న టవల్‌ను తీసే క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. ఆయన అరుపులు విని కుమారుడు అరుణ్‌కుమార్ ఆలియాస్ అంజ(17) కంగారులో తండ్రిని తాకడంతో ఇద్దరూ కిందపడిపోయారు. కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఇద్దరూ మృతిచెందినట్లు తెలిపారు. రాజేందర్‌కు భార్య, కుమార్తె ఉండగా అంజ బైక్ మెకానిక్‌గా పనిచేసేవాడు. ఇంటి బయట కిటికీకి అమర్చిన కూలర్ విద్యుత్ తీగ తెగి ఉండగా.. అదే కిటికీకి ఇనుప దండెం కట్టారు. ఈ క్రమంలో ఒకదానికొకటి తగలడంతో విద్యుత్ సరఫరా జరిగి ప్రమాదం చోటు చేసుకుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

సమాజ నిర్మాణంతో పాటు దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

పండుగలా జరుపుకోవడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనపరచిన 196 మంది ఉపాధ్యాయులకు ఈ రోజు సన్మానించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న స్కూల్ టీచర్ల నుండి రాష్ట్ర స్థాయిలో ఉన్న గురువులను ఈ సందర్భంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. పాటి ప్రపంచంలో మన విద్యార్థులు పోటీ పడాలంటే పాఠశాల విద్య నుండే అనేక మార్పులు తీసుకు రావాలని, సుమారు12వేల కోట్ల రుపాయల ఖర్చుతో నాడునేడు పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న పాఠశాలలను తీర్చి దిద్దడం జరిగిందన్నారు. అదే విదంగా తరగతి గదులను డిజటల్ తరగతి గదులుగా మార్చువేయడం జరిగిందన్నారు. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్ లను పంపిణీ చేయడం తో పాటు వారికి డిజటల్ బోధన కోసం ఉపాధ్యాయులకు కూడా ట్యాబ్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత లో ప్రవేట్ పాఠశాలకంటే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అధిక శాతం ఉన్నారంటే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమన్నారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో నాడు నేడు కార్యక్రమం ద్వారా విప్లవాత్మకమైన మార్పులను తీసుకోవచ్చి పాఠశాలలను మెరుగుపరచే విధంగా అనేక సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. చంద్రమండలంలో పరిశోదనలు జరిపే సైటిస్టుల దగ్గర నుండి దేశ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దే ఉత్తములను దేశానికి అందించే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని దేశ వ్యాప్తంగా గురుపూజోత్సవంగా జరుపుకోవడం శుభ పరిణామమన్నారు. విద్యార్థులు అంచలంచలుగా ఎదిగి మహోన్నతమైన వ్యక్తిగా మారేందుకు ఉపాధ్యాయుని కీలక పాత్ర ఉంటుందని అన్నారు. ఒక ఉపాధ్యాయుడు కొన్ని వేలమంది విద్యార్థులను మహోన్నత మైన వ్యక్తులుగా తీర్చి దిద్దగలరన్నారు. గడచిన నాలుగు సంవత్సరాలలో విద్యా రంగంలో అనేక మార్పులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామల రావు, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్,ఎ.పి .ఎస్.సి.హెచ్.ఇ., చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆంధ్రాయూనివర్సిటి వైస్ ఛాన్సలర్ పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి, తదితరులు ప్రసంగించారు.

తదుపరి ఉత్తమ ఉపాధ్యాయులకు మంత్రులు అవార్డులను ప్రదానం గావించారు.

అంతకు ముందు డా.సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలంకరణ, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పలువురు విద్యార్థిని, విద్యార్థులు పలు సాంస్కృత కార్యక్రమాలను ప్రదర్శించారు.

చివరగా ఆంధ్రాయూనివర్సిటి కామర్స్ డిపార్టు మెంట్ ఎదురుగా ఉన్న డా.సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, పార్లమెంటు సభ్యులు బి.వి.సత్యవతి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, డా.వేపాడ చిరంజివి, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నాగరాణి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, కోలా భాస్కర్, 26 జిల్లాల పాఠశాల, కళాశాలల అధ్యాపకులు , ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో 11 మంది ఐపీఎస్ లు బదిలీ

లా అండ్ ఆర్డర్ ఎస్పీగా ప్రస్తుతం పనిచేస్తున్న విద్యాసాగర్ నాయుడిని గ్రేహౌండ్స్ ఎస్పీగా పంపారు. ఏపీఐ ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావును అక్కడి నుంచి అన్నమయ్య జిల్లా ఎస్పీగా పంపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీగా ఉన్న గంగాధర్ రావును అనంతపురం 14వ బెటాలియన్ కమాండర్ గా బదిలీ చేశారు. గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ గా ఉన్న ఆప్సాన్ నయీమ్ అస్మీని అక్కడి నుంచి బదిలీ చేసి ఏసీబీ ఎస్పీగా పంపారు. మరో ఐపీఎస్ పి.జగదీష్ ను తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా పంపారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి వారికి బదిలీ ఉత్తర్వులు అందాయి. వెంటనే వీరు విధుల్లో చేరాల్సి ఉంటుంది.

దేశంలో జి-20 ఫీవర్

ఈ దేశాల నుంచే జరుగుతోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే దీన్ని మినీ ఐక్యరాజ్యసమితిగా వ్యవహరించవచ్చు. అయితే జి-20లో పరస్పర ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకుని వాటిని ఆయా దేశాలు అమలు చేస్తుంటాయి. కచ్చితంగా అమలు చేయాలన్న నిబంధన, ఆంక్షలు లేవు. అమలుచేయకపోతే శిక్షలు కూడా లేవు.

జి-20 దేశాల జాబితా (వరుస క్రమంలో)

అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా (భారత్), ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యన్ ఫెడరేషన్, సౌదీ అరేబియా, సౌత్ ఆఫ్రికా, సౌత్ కొరియా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె), యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యుఎస్ఎ), యురోపియన్ యూనియన్ (27 దేశాల కూటమి)

జి-20 ఎందుకు?

తొలివాళ్లలో ఆర్థికాంశాల్లో పరస్పర సహకారం కోసం ఈ జి-20 ఏర్పడినప్పటికీ ఆ తర్వాత కాలంలో తన ఎజెండాను విస్తరించుకుంది. సుస్థిరాభివృద్ధి, వాణిజ్యం, వ్యవసాయం, ఆరోగ్యం, ఇంధనం, పర్యావరణం, వాతావరణ మార్పులు, అవినీతి నిరోధక చర్యలు వంటి అంశాల్లో కూడా పరస్పరం సహకరించుకోవాలని, అత్యుత్తమ విధానాలను ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాయి. చూడ్డానికి మినీ ఐక్యరాజ్యసమితిలా ఉన్నప్పటికీ ఈ జి-20 గ్రూపునకు శాశ్వత సచివాలయం, కార్యాలయం లేవు. ఎందుకంటే ప్రతియేటా జి-20 అధ్యక్ష బాధ్యత సభ్య దేశాల మధ్య మారుతూ ఉంటుంది. ఆ ఏడాది ఏ దేశం అధ్యక్ష బాధ్యతలు చేపడితే ఆ దేశంలోనే తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేసి సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తూ ఉంటాయి. గత ఏడాది ఇండోనేషియా (2022) సారథ్యం వహించగా.. 2021లో ఇటలీ, 2020లో సౌదీ అరేబియా అధ్యక్ష బాధ్యతల్ని నిర్వహించాయి. నవంబర్ 30తో భారత అధ్యక్ష బాధ్యతల గడువు తీరిపోతుంది. డిసెంబర్ 1 నుంచి బ్రెజిల్ దేశం అధ్యక్ష బాధ్యతలు చేపడుతుంది. భారత సారథ్యంలో ఎజెండాలోని అంశాలపై దేశంలోని 60 నగరాల్లో సుమారు 200 సమావేశాలు జరిగాయి.

ఏపీల్లో విస్తారంగా వర్షాలు..!

ఇచ్చింది వాతావరణ శాఖ. ఈరోజు కోస్తా రాయలసీమలో మోస్తరు నుంచి విస్తారంగా ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు.. నెల్లూరు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్టు విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం ప్రకటించింది. కోస్తాలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి, కాకినాడ, ఉప్పు గోదావరి, ఏలూరు, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఎన్టిఆర్, గుంటూరు, కృష్ణ, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. రాయలసీమలోని సిండ్రాల, వైయస్సార్ కడప, కర్నూలు, అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది వాతావరణ శాఖ. అలాగే.. ఈరోజు నెల్లూరు తిరుపతి చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

పిడుగులు.. తీరం వెంబడి ఐలమైన గాలులు..

కోస్తా రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం ప్రకటించింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఉదురు గాలులు ఇస్తాయని అంచనా వేసింది. నాలుగు రోజులపాటు సముద్రంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచనలు జారీ చేసింది విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రంమరికొన్నిచోట్ల ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కూడా పడే ఆస్కారం ఉంది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలోని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు.

క్రెడాయి ఆధ్వర్యంలో గురుపూజోత్సవంలో పాల్గొన్న నగర మేయర్

మాట్లాడుతూ మాస్టారే మార్గదర్శని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆచార్యునిగా ఎన్నో సేవలు అందించారని, ఆయన భారతదేశానికి 2వ రాష్ట్రపతిగా పనిచేశారని ఆయన విద్యార్థుల చదువు కొరకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి రోజున భారత ప్రభుత్వం టీచర్స్ డే గా ప్రకటించి జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం క్రెడాయి సంస్థ సిఎస్ఆర్ నిధుల నుండి పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ కిట్స్ ను మేయర్ చేతుల మీదగా అందించారు.

ఈ కార్యక్రమంలో క్రెడాయి సంస్థ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 103 మందికి కారుణ్య నియామకాలు అందజేత

కలెక్టర్ అందజేశారు . ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈరోజు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులతో కలిపి 436 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగంలో చేరిన తరువాత కూడా ఉన్నత విద్యనభ్యసించాలని, నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వారందరూ నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, నిజాయితీగా తమ విధులను నిర్వహించాలన్నారు. ఉద్యోగం పొందిన ప్రతి అభ్యర్థి చేసే పనిలో నైపుణ్యత, నాలెడ్జ్, అనగాహన కలిగి ఉండే ఉన్నత స్థితికి చేరుకోవచ్చు అని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతో మంది వేచి చూస్తున్నారని... క్లిష్ట సమయంలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఏ పని అప్పగించిన బాధ్యత యుతంగా పనిచేసి ఉన్నతాధికారుల గుర్తింపు పొందాలని కలెక్టర్ అన్నారు. కుటుంబ బాధ్యతలను కూడా సరిగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.

జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొందినవారు ప్రజలకు సేవ చేయాలని అన్నారు. సమయ పాలన పాటిస్తూ నిబద్ధత, అంకిత భావంతో విధులు నిర్వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి , అర్డీవో హుస్సేన్ సాహెబ్ , కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి ఈశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 సక్సెస్‌లో కీలకమైన ముగ్గురు శాస్త్రవేత్తలు ..?

వరకు బిబికె ను కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ఫిజికల్ సైన్స్ ఇండియన్ ఇనిస్టూట్ ఆఫ్ స్పేస్ అండ్ సైన్స్ టెక్నాలజీలో పూర్తిచేసి ఆల్ ఇండియా ర్యాంకులో 136 సాధించి తొలి ప్రయత్నంలోనే ఇస్రో జాబ్ సాధించారు.

2013 నుంచి 2020 వరకు ఎంసిఎఫ్ హసన్‌లో ఉద్యోగం చేశారు. 2020 లో యువర్ రాప్ శాటిలైట్ సెంటర్లో శాస్త్రవేత్తగా జాయిన్ అయి చంద్రయాన్ 3 రాకెట్ ప్రయోగానికి సంబంధించిన ల్యాండర్, రోవర్ ఆపరేషన్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టి విజయం సాధించారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 06-09-2023

మౌనం...మహా భాగ్యం

రోజూ ఒక్క అరగంట మౌనంగా ఉంటే చాలు.

చక్కటి శారీరక మానసిక ఆరోగ్యం మీ సొంతమవ్వడమే కాదు-మీ ఆశలు ,ఆశయాలు, కలలు, కోరికలు అన్ని నెరవేరుతాయి" అని చెబితే నమ్మగలరా?

నమ్మలేం కదూ? కాని ఇది నిజం. అదెలా సాధ్యం? ప్రయత్నిస్తే తెలుస్తుంది ఎలా సాధ్యమో?

ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరుకు ఎంత సేపు మనం మాట్లాడతాం?

ఎప్పుడైనా లెక్కేశారా?

పోనీ ఎంత సేపు మౌనంగా ఉంటాం?

ఒక్కళ్ళు ఇంట్లో ఉంటే మౌనంగా ఉంటాం కదా?

అప్పుడు ఎవరితో మాట్లాడతాం అంటారా?

దానికి నిపుణుల సమాధానం ఏంటో చూద్దాం.

మౌనంగా ఉండటమంటే ఇంట్లో పనులు చేస్తూ, లేదా ఏ టి.వి లోని కార్యక్రమాన్ని చూస్తూ, కంప్యూటర్ ముందు కూర్చుని ఇంటర్నెట్ బ్రౌజ్ చేస్తూ ఇది కాదు మౌనమంటే.

అచ్చంగా మౌనంగా ఉండటం -

ఈ పనులు అన్నీ చేస్తున్నపుడు మన నోరు మాట్లాడక పోయినా, మనసు ఆలోచనలు పరుగులు పెడుతూనే ఉంటాయి. అవి మనల్ని మన నుంచి వేరుగా ఉంచుతాయి.

అదే కళ్ళుమూసుకుని మాటని, మనసుని మౌనంలోకి జార్చామనుకోండి. ఓ పదినిమిషాలు చాలు. కళ్ళు తెరిచాకా చూస్తే... హాయిగా ఉంటుంది

మౌనం మనకి మనల్ని దగ్గర చేస్తుంది. రోజంతా ఎవరెవరితోనో మాటలు, వాదనలు, కోపాలు, అరుపులు... అక్కడితో అయిపోతుందా? అవన్నీ మనసులో చేరి అలాగే మారి ఉక్కిరి బిక్కిరి చేస్తాయి.

పదిలించుకోవటం ఎలా? సింపుల్. కాసేపు మౌనంగా కళ్ళు మూసుకోవటమే దాన్ని ధ్యానమనండి, మెడిటేషన్, ప్రాణామాయం... ఎదైనా కావచ్చు. ఏకాగ్రతగా శ్వాసపై ధ్యాస పెట్టగలిగితే చాలు. ఆ తరువాత అంతకు ముందు వరకు ఉన్న చికాకు, ఇబ్బంది మాయమవుతుంది. అంతేకాదు మౌనంగా ఉండటం వల్ల మాటలు చక్కగా వస్తాయి. ఎలా అంటారా? మౌనం మనల్ని అంతర్ముఖులని చేస్తుంది. దాంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆత్మవిశ్వాసం ఉన్న మనిషి మాటలు ఎప్పుడు సూటిగా, స్పష్టంగా ఉంటాయి.

బెరుకు, బెదురు అనవసరమైన కబుర్లు ఏవీ ఉండవు. అవి ఎదుట వ్యక్తులకు మనపై నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచుతుంది.

అచి తూచి మాట్లాడటం చేతకానితనం కానేకాదు. తనపై తన ఆలోచనపై తనకున్న పట్టును తెలియచేస్తుంది. చేజారిన కాలం, పెదవి దాటినా పలుకు" వెనక్కి రావు. అందుకే వాటిని ఎంత జాగ్రత్తగా ఉపయోగించుకోవాలో తెలిసి తీరాలి.

ఉదయం లేచిన దగ్గర్నుంచి అన్ని రకాల అనుభూతులు, భావపరంపరలు మనల్ని పట్టి ఆపేస్తుంటాయి. వాటి ప్రభావం మనస్సు పై పడుతుంది. ఒత్తిడి, చికాకు మొదలవుతుంది. అవి మన మాటలపై, చేతలపై ప్రభావాన్ని చూపిస్తాయి. ఫలితంగా మానవ సంబంధాలు కోపతాపాలు, ఆరోపణల మధ్య ఇరుక్కుంటాయి.

తిరిగి వాటి ప్రభావం మన మనస్సుపై... ఇలా ఓ చక్రం తిరిగినట్టు ఒకదాని వలన మరొకటి. ఈ చక్రాన్ని ఆపే అవకాశం మన చేతుల్లోనే వుంది. అదే" మౌనం". ఆ మౌనం లో ఏ ఆలోచనలు ఉండకూడదు. ప్రశాంతంగా మనసుతో మమేకమై, ఓ పదినిమిషాలు అయినా ఉండగలిగితే చాలు. ఫలితం ఏమిటన్నది చెప్పటం ఎందుకు, మీరే తెలుసుకోండి.

దక్షిణ మధ్య రైల్వే

టెండర్ నెం. ET-West-WAT-26-2023, తేదీ. 29.08.2023

ఏపీ సర్కిల్ లో సెక్షన్ లో బదిలీ/జనరల్/జనరల్ పూర్తి వారి పరిధిలో KK రైలు పైన కాంట్రాక్టర్లు వారి గల్లీ బాక్సు మెకానికల్ క్లాప్ ఉపయోగించి 50MM గేజింగ్ 15351 ఫుమీ (లైట్స్ వారా స్పెసిఫికేషన్ ప్రకారం) క్రమంగా చేయుట, వాటిని చారుములు కుమ్ము దీపాలు రచనా చేయుట, బలోపేతంగా, గట్టుగా పేర్లు మరియు వాటిని రైట్స్ బ్యాగుపులోకి లోడింగ్ చేయుట.

సమయం 2 నెలలు ₹ 2,39,16,658/-, బయానా: ₹ 2,69,600/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు.

టెండరు ముగింపు) తేదీ మరియు సమయం: 20.09.2023:3 1500 గంటలకు

ఇంచుమ సమాచారం మరియు పూర్తి వివరాలు ఇ-టెండర్లు కాంట్రాక్టులతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి. మీడియా పత్రికలకు మరియు దినపత్రికలు ఇంచుమ సమాచారం ఇ-టెండరు కాంట్రాక్టులతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి. మీడియా పత్రికలకు మరియు దినపత్రికలు ఇంచుమ సమాచారం ఇ-టెండరు కాంట్రాక్టులతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి. టెండర్ నెం. 10 (ఎన్ ఇ) తేదీలోపు ముందుగా ఇ-టెండరు, మరియు పాక్షిక చూచనలు సంబంధించిన సంప్రదించుకుంటుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (కాంట్రాక్ట్స్) వాల్తేర్

PR-537/0/23-24

దక్షిణ మధ్య రైల్వే

టెండర్ నెం. ET-West-WAT-26-2023, తేదీ. 29.08.2023

ఏపీ సర్కిల్ లో సెక్షన్ లో బదిలీ/జనరల్/జనరల్ పూర్తి వారి పరిధిలో KK రైలు పైన కాంట్రాక్టర్లు వారి గల్లీ బాక్సు మెకానికల్ క్లాప్ ఉపయోగించి 50MM గేజింగ్ 15351 ఫుమీ (లైట్స్ వారా స్పెసిఫికేషన్ ప్రకారం) క్రమంగా చేయుట, వాటిని చారుములు కుమ్ము దీపాలు రచనా చేయుట, బలోపేతంగా, గట్టుగా పేర్లు మరియు వాటిని రైట్స్ బ్యాగుపులోకి లోడింగ్ చేయుట.

సమయం 2 నెలలు ₹ 2,39,16,658/-, బయానా: ₹ 2,69,600/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు.

టెండరు ముగింపు) తేదీ మరియు సమయం: 20.09.2023:3 1500 గంటలకు

ఇంచుమ సమాచారం మరియు పూర్తి వివరాలు ఇ-టెండరు కాంట్రాక్టులతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి.

టెండర్ నెం. 10 (ఎన్ ఇ) తేదీలోపు ముందుగా ఇ-టెండరు, మరియు పాక్షిక చూచనలు సంబంధించిన సంప్రదించుకుంటుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (కాంట్రాక్ట్స్) వాల్తేర్

PR-537/0/23-24

బహిరంగ ఈ-మెయిల్ నోటీస్ నెం. టీఎస్ఎస్/సీఆర్/జెజీఎస్/24/2023 తేదీ. 05.09.2023

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా పనులకు ఎదురుగా మూసివుంచిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. టెండరు నెం. ఈ-44-ఈస్ట్-జెజెసీ-2023 పని పేరు : బిలాయిలో డివిజన్: బిలాయి-భిలాయి- బిరదనీలు (జడ్ రోడ్స్/ ఎన్.హెచ్) సెక్షన్: ఎన్.హెచ్.సెక్షన్-I: మొత్తం 36.934 కి.మి. పొడవుతో కిలోమీటర్ గల 52 కేట్/ 190 యూనిట్స్ పర్సెంట్ 1540 ఎన్.హెచ్.సెక్షన్ కి.మి. 35కి.మీ గల పి.ఎస్.కే 5 ప్రీస్ట్రెస్డ్ కాంక్రీట్ 60 కేట్ లో 260 ప్రిస్ట్రెస్డ్ (ఎర్లీడెవలప్డ్)లోకి కాంక్రీట్ ప్రీస్ట్రెస్డ్ పి.ఎస్.కే 1660 ఎన్.హెచ్.సెక్షన్ కి.మి. 0కి.మి.నుండి 35 కి.మీ.వరకు పెంచుతూ బ్యాలెన్సింగ్ డిస్ట్రిబ్యూటింగ్ చేయుట మరియు పిలిలోకి(డి) చేయుట. ఎన్.హెచ్.సెక్షన్-II: మొత్తం 93.75 కి.మి. పొడవుతో వున్నటువంటి 62 కేట్/లు కేట్/లు యూనిట్స్ ప్రిస్ట్రెస్డ్ పి.ఎస్.కే ప్రీస్ట్రెస్డ్ మార్క్ 60 కేట్/ లో 260 ప్రిస్ట్రెస్డ్ (ఎర్లీడెవలప్డ్)లోకి మొత్తం 1660 ప్రీస్ట్రెస్డ్ టెండర్(డి) చేయుట. ఎన్.హెచ్.సెక్షన్-III: జజిజీ జజజాలీ-ఎన్.హెచ్ సెక్షన్: జజిజీ-ఎంటీ & జజిజాలీ-ఎన్.హెచ్ సెక్షన్: ఎంటీలో (జడ్ పిల్లింగ్)- మొత్తం 30.663 కి.మి. పొడవుతో పి.ఎస్/ఎన్.హెచ్ గల పి.ఎస్.కే ప్రీస్ట్రెస్డ్ మార్క్ కి.మీ.లలో జడ్ పిల్లింగ్ చేయుట. పూర్తి చేయు కాలము: 18 (పద్నాలుగు) నెలలు టెండరు విలువ: (రూ) 95551423/- ధరావతు: (రూ) 627800/- మూసివేయు తేది : 22.09.2023

2. టెండరు నెం. ఈ-45-ఈస్ట్-జెజెసీ-2023 పని పేరు : ఎన్.డబ్ల్యూ.: ఎన్.ఎస్.ఈ/డబ్ల్యు/ఈస్ట్/జెజెసీ సెక్షన్లో 160 సిస్ట్ క్యాస్ట్రల్ యందు రూఫ్ రీపేర్లకు మరియుమట్టలు పొదైన తలువులు, కిటికీలు మన్నిలో ప్రూఫ్ మెష్‌లు, సన్నీ గ్రిల్స్‌లకు మరమ్మతులు. ఎన్.డబ్ల్యూ.: II: ఎన్.ఎస్.ఈ/డబ్ల్యు/ ఈస్ట్/జెజెసీ సెక్షన్లో లోకో కోలనీ వద్ద ప్రైవేట్ పార్కింగ్‌కు లభ్యమైన పనులు. ఎన్.డబ్ల్యూ.: III: విజయనాగరం- టిడిపి సెక్షన్ మరియు మెయిన్ కంట్రోల్ ఆఫీసులకు లభ్యంకాలమైన సెకిలో హోల్డ్ పనులు జంగిడికి ప్రొస్కు 100/150 కేజీల ప్రొస్పెక్టాగ్రు. పనిలు ఎన్ పిలేలు విజయనాగరం డివిజన్ మెయిన్‌స్టోర్స్‌కేటాయించి చేయుట. పూర్తి చేయు కాలము: 12 (పన్నెండు) నెలలు టెండరు విలువ: (రూ) 16122380/- ధరావతు: (రూ) 230600/- మూసివేయు తేది : 21.09.2023

3. టెండరు నెం. ఈ-46-ఈస్ట్-జెజెసీ- 2023 పని పేరు : రాయపాడు (జగ్గయ్యపేట) స్టేషన్‌లో పాత వస్త్ర 750x80మం వెడల్పులలో రీ స్ట్రక్చరింగ్ చేయుట. పూర్తి చేయు కాలము: 12 (పన్నెండు) నెలలు టెండరు విలువ: (రూ) 14566603/- ధరావతు: (రూ) 222900/- మూసివేయు తేది : 21.09.2023

4. టెండరు నెం. ఈ-22-వాకే-జెజెసీ- 2023 పని పేరు : మొత్తం 8.666 కి.మి. పొడవుతో రీ పాత్వేస్‌నెం నిర్మాణరహిత పేరుతో. (స్ట్రెంగ్/రెస్టరింగ్ సెక్షన్‌లో భారీకరం ట్రైన్స్‌కు చేయుచూ ఇంజినీరింగ్ మిలీయంలతో బలంతర పైకెట్లు పొందిన/పనిలు జరుగుచున్న లేఖనిలతో చేయుట) జజిసీ- జజిజీ (కే.సీ)= 8.666 కి.మి.ల పొడవుల పేరిట సర్వేలో నిర్మాణ/ వాకే/జజిసీ-ఎంటీలో గల ఎంబెంక్మెంట్/కటింగ్ ఎరే రిపేర్ యందు పిలవ ఛాయిస్‌లో. పూర్తి చేయు కాలము: 12 (పన్నెండు) నెలలు టెండరు విలువ: (రూ) 97694767/- ధరావతు: (రూ) 638500/- మూసివేయు తేది : 22.09.2023

1) టెక్నికల్ టెండరుగారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు పిల్లిన సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా మనవిచేస్తున్నాము.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ

బహిరంగ ఈ-మెయిల్ నోటీస్ నెం. ఇ/జీఈఎస్/10/2023-24 తేదీ. 05.09.2023

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా పనులకు ఎదురుగా మూసివుంచిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

1. ఈ-టెండరు నెం. ఇ/జి.29.1/ఈఎఎస్/23/2023-24 తేదీ. 4.09.2023 పని పేరు బిలయనూరు డివిజన్ యందు ఎర్రకోట్టలు జక్కుల జరగ బండిపేరి ప్రొస్కు. ప్రొస్కుపోర్టుకు. ఎర్రి పిలేలు స్క్రీనింగ్‌మెంట్ చేయుట మరియు బిలయనూరు వద్ద గల ట్రాక్టర్ ఎసర్ కంట్రోల్ లేదు & కంట్రోల్ ఆఫీస్ యొక్క ఎసర్ వద్ద లైటింగ్‌మెంట్లు దక్షలుగా ఏర్పరుచుటకు చేయుట కొరకు మార్కు చేయుట. పూర్తి చేయు కాలము: 6 (ఆరు) నెలలు టెండరు విలువ: (రూ) 1,07,86,982.15/- ధరావతు/జడ్ సెక్యూరిటీ : (రూ) 203900/- టెండరు దాఖల్కుమెంట్ వెల : లేదు మూసివేయు తేది : 26-09-2023

2. ఈ-టెండరు నెం. ఇ/జి.29.1/ఈఎఎస్/24/2023-24 తేదీ. 4.09.2023 పని పేరు బిలయనూరు డివిజన్- బిలయనూరు వద్ద గల ట్రాక్టర్ ఎసర్ కంట్రోల్ (డిపెక్ట్) & కంట్రోల్ ఆఫీస్ వద్ద దక్షలుగా ఎసర్ యూనిట్లు రీప్లేస్‌మెంట్ చేయుట. పూర్తి చేయు కాలము: 6 నెలలు టెండరు విలువ: (రూ) 75,93,249.04/- ధరావతు/జడ్ సెక్యూరిటీ : (రూ) 1,51,900/- టెండరు దాఖల్కుమెంట్ వెల : లేదు మూసివేయు తేది : 26-09-2023

డివిజనల్ ఇలెక్ట్రికల్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

A1407

టెండరు పరిచయ/సవరణలు/ నియంత్రణలు, మరియు టెండరు కాంట్రాక్టులు పాక్షికలేఖలు కొరకు వెబ్సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

ను సందర్శించండి.

గురువులు పూజ్యనీయులు-డి ఈ ఓ వెంకట లక్ష్మమ్మ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): చిన్నారులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సమాజంలో ప్రతి ఒక్కరికీ పూజ్యనీయులని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకట లక్ష్మమ్మ కొనియాడారు.మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పట్టణంలో గల రైల్వే స్టేషన్ రోడ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని అన్నారు. అధ్యాపక వృత్తి శ్రమ, ఓర్పుల మిళితమని, మేధో సంపత్తిని పిల్లలకు పంచడంతోపాటు వారికి క్రమ శిక్షణ, మంచి నడవడిక నేర్పాలని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులపై ఒత్తిడి పెంచకుండా వారిని తీర్చిదిద్దాలని కోరారు. తాను ఉన్నత స్థితికి చేరడానికి నాడు తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులే కారణమని చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఫ్లారెన్స్ ని శాలువాతో సత్కరించారు.పట్టణంలో గల పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గురువులకు విద్యార్థులు బహుమతులు ఇచ్చి వారిపై తమకున్న భక్తి,గౌరవాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ 1 మీనాక్షి, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

70మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అధునికతకు అనుగుణంగా విద్యార్థులను అన్ని విధాలా ఉన్నతంగా తీర్చిదిద్ది, వారికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాల అమలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అన్నారు. మంగళవారం కాకినాడ జిఎన్‌టియూ అలుమ్ని ఆడిటోరియంలో భారత మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ అర్బన్ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, వక్ఫ్ బోర్డు సభ్యులు అబ్దుల్ బషీరుద్దీన్, కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, ఆర్జేడీ, డీఈవో జి.నాగమణి తదితరులు పాల్గొని డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది ఉన్నతమైన, గౌరవప్రదమైన వృత్తి అని.. ఉపాధ్యాయ వృత్తి లేనిదే మరే వృత్తి ఉండదని పేర్కొన్నారు. తన తల్లి గారు కూడా ప్రస్సెలల్లో సేవలందించారన్నారు. ఉపాధ్యాయ వృత్తి ద్వారా ఎంతో సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. మన జిల్లాలో ఉపాధ్యాయులు క్రియేటివ్ టీచింగ్తో విద్యార్థులకు నైపుణ్యాలు అందిస్తున్నారని.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం కింద అవార్డులు అందుకున్న మన విద్యార్థులు ఇందుకు నిదర్శనమని అన్నారు. జిల్లా విద్యార్థులకు రాష్ట్రస్థాయి అవార్డులు కూడా వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మనబడి నాడు నేడు ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉపాధ్యాయులు చదువు చెప్పేందుకు, విద్యార్థులు చదువుకునేందుకు ఏలుకలిల్చించిందని పేర్కొన్నారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఇంగ్లిష్ నైపుణ్యాలను పెంపొందించేందుకు రైజ్ కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతోందని.. అదే విధంగా కెరీర్ గైడెన్స్ కూడా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమా లన్నీ విజయవంతంగా అమలవుతున్నాయంటే అందుకు ఉపాధ్యాయుల కృషే కారణమని పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు అంటే చిన్నచూపు ఉండేదని.. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. డిజిటల్ తరగతి గదులు అందుబాటులోకి వచ్చాయన్నారు. 260 పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్ప్లే (ఐఎఫ్‌పీడీ)లు ఏర్పాట యాయంని.. అదే విధంగా పాఠశాలలకు స్మార్ట్ టీవీలు, విద్యార్థులకు ట్యాబ్లు అందించనున్నట్లు వివరించారు. అధునిక సాంకేతికతను ఉపయోగించడం వల్ల ఇటు ఉపాధ్యాయుల్లో బోధనా సామర్థ్యం, అటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెరిగిందన్నారు. ఉపాధ్యాయుల చేసిన కృషి మరచిపోలేనేదని.. వివిధ మేనేజ్మెంట్ల పరిధిలోని 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను గురుపూజోత్సవం సందర్భంగా సత్కరించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిస్తోందని.. వీరందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

గురువులకు జీవితాంత రుణపడి ఉంటాం: ఎమ్మెల్సీ పద్మశ్రీ:- ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితానికి గురువు అనే వారు పునాది అని.. విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తారని పేర్కొన్నారు. మన గురువులకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

గుండెల్లో గురువుకు ప్రత్యేక స్థానం: ఎమ్మెల్యే కురసాల కన్నబాబు:- అమ్మ అది గురువు అయితే ఆ‌ప్రై జీవితంలో మనం గురువుల నుంచి ఎన్ని విషయాలు నేర్చుకుంటామని కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. ప్రతి మనిషి గుండెల్లో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుందని.. గురువులు చిరస్మరణీయులు అని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తున్నారని.. ప్రభుత్వ పాఠశాలల్లో సీటు కోసం తమ దగ్గరకు వస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా మారిందో అర్థం చేసుకోవ చ్చునుగు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటైన మౌలిక వసతులు కార్పొ రేట్ పాఠశాలల్లో కూడా లేవని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వంతో పాటు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తామని కన్నబాబు తెలిపారు.

గురువు లేనిదే ప్రపంచం లేదు: ఎమ్మెల్యే ద్వారంపూడి:- గురువు లేనిదే ప్రపంచం లేదని.. గురువు ప్రభావం ప్రతి ఒక్కరిపైనా ఉంటుందని, ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనిచేస్తారని కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్యం, గృహ వసతికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని.. నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. నాడునేడు, ఇంగ్లిష్ మీడియం, ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాలతో పాటు డా. వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు.

70 మందికి పురస్కారాలు:- గురు పూజోత్సవ వేడుకల సందర్భంగా స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, వక్ఫ్ బోర్డు సభ్యులు అబ్దుల్ బషీరుద్దీన్, కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, ఆర్జేడీ, డీఈవో జి.నాగమణి తదితరులు 70 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రదానం చేశారు. గురు పూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యాశాఖ అధికారులు.. ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను సత్కరించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డీవీ రమణమూర్తి, ఐ అండ్ పీఆర్ డీడీ డి.నాగార్జున, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎ.విజయశాంతి, డైవైడీఈవోలు డి.సుభద్ర, డేనియల్రాజ్, ఉమామనే విశాస కేంద్రం ప్రతినిధి ఎస్సీ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

జగనన్న కాలనీలో రోడ్ల పనులు పూర్తిచేసి
వారం రోజుల్లోగా ప్రారంభానికి సిద్ధం చేయాలి

విజయనగరం: రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాలు చేపట్టే అవకాశం ఉన్నందున వారం రోజుల్లో బొబ్బిలి ఐటిఐ కాలనీలోని జగనన్న గృహసముదాయాన్ని అన్ని పనులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి గృహనిర్మాణ సంస్థ, మునిసిపల్, ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని బొబ్బిలి జగనన్న కాలనీలో చేపట్టనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఆ కాలనీని మంగళవారం సందర్శించారు. కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న వారికి కల్పించిన తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు తదితర వసతులపై మునిసిపల్, ప్రజారోగ్య, గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ కాలనీలో 178 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిందని, ఏటిని ప్రారంభించనున్నట్టు గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాసరావు వివరించారు. ప్రస్తుతం ప్రతి ఇంట ముందు ఇంకుడుగుంతల నిర్మాణం తప్పే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వారం రోజుల్లోగా గ్రావెల్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి పూర్తిచేయడం జరుగుతుందని ప్రజారోగ్య సాంకేతికశాఖ ఇంజనీర్ దక్షిణామూర్తి వివరించారు. అన్ని ఇళ్లకూ తాగునీటి వసతి పున్నదీ లేనిదీ కలెక్టర్ తెలుసుకున్నారు. కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్లనిర్మాణంలో సమస్యలు ఏమైనా వున్నదీ ఆరిగి తెలుసుకున్నారు.

ఓటర్ల జాబితా సవరణలపై పాతబొబ్బిలిలో తనిఖీలు

బొబ్బిలి పట్టణంలోని పాతబొబ్బిలి ప్రాంతంలోని ముద్దాసవీధిలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జరిగిన తీరును ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు ఇళ్లకు వెళ్లి ఎన్నికల సిబ్బంది ఇళ్లకు వచ్చి ఓటర్ల జాబితా తనిఖీలు చేపట్టిందీ లేనిదీ నిర్ధారించుకున్నారు. తొలగించిన ఓటర్లకు సంబంధించి ఆయా ఇళ్లకు వచ్చి తనిఖీ చేశారే ఆయా ఇళ్లలో మరణించిన ఓటర్ల పేర్లను తొలగించిందీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. అరుణ అనే మహిళ తమ కుటుంబంలోని అత్త, మామలు చనిపోయారని వారి పేర్లను తొలగించినట్లు వివరించారు. ఓటర్ల జాబితాలో తన పేరు ఎదుట వేరే వ్యక్తి ఫోటో ప్రచురితమైందని తెలుపగా వెంటనే దానిని ఫారం-9 ఆధారంగా సరి చేయాలని సెచివ్యూ సిబ్బందిని ఆదేశించారు. ఓటర్ల జాబితాలో పేర్లు ఇంటి నెంబర్ల ప్రకారం వరుస క్రమంలో లేనట్లు గుర్తించిన కలెక్టర్ వెంటనే ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా ఇళ్లలోని ఓటర్ల పేర్లు ఇంటినెంబర్లు వరుస క్రమంలో పుండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో ఆర్.డి.ఓ. బి.శేషాలెజ, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాసర

మీకు ఈ అలవాట్లు ఉంటే వెంటనే మానేయండి

మనం ఏమి తింటున్నామో దాని ప్రభావం శరీరంలో కనిపిస్తుంది. ఇది పేలవమైన ఆహారపు అలవాట్లతో పాటు మధుమేహం, గుండె జబ్బులు మరియు కొన్ని క్యాన్సర్ల వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

ఒకరి ఆహారపు అలవాట్లు అతని శారీరక ఆరోగ్యాన్ని ప్రతిబింబిస్తాయి. పూర్వం మన పూర్వీకులు తమ ఆహారపు అలవాట్ల వల్ల ఎలాంటి రోగాలు లేకుండా చాలా కాలం ఆరోగ్యంగా ఉండేవారు. కానీ నేటి ఆధునిక ప్రపంచంలో ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయి. ఆ మార్పులకు అనుగుణంగా శరీరాన్ని ప్రభావితం చేసే వ్యాధులు, సమస్యల సంఖ్య కూడా పెరిగింది.

అందుకే చాలా మంది చిన్న వయసులోనే చనిపోతున్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండటం ద్వారా ఈ రకమైన వ్యాధులను నివారించవచ్చు మరియు నిర్వహించవచ్చు. ఒకరి ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి ఎలా హానికరమో ఇప్పుడు చూద్దాం.

పోషకాహార లోపాలు: అనారోగ్యకరమైన ఆహారాన్ని ఎన్నుకోవడం మరియు ఎక్కువగా తీసుకోవడం వలన, శరీరం రోజువారీ పనితీరుకు అవసరమైన పోషకాలను పొందదు మరియు పోషకాహార లోపాలను ఎదుర్కొంటుంది. పోషకాహార లోపాలు కొనసాగితే, ప్రతి అవయవం యొక్క పనితీరు ప్రభావితమవుతుంది, ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి.

జంక్ ఫుడ్స్: ఆరోగ్యానికి హాని కలిగించే జంక్ ఫుడ్స్ ఇప్పుడు అమ్ముడుపోతున్నాయి. ఈ జంక్ ఫుడ్స్ లో క్యాలరీలు ఎక్కువ మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు తక్కువగా ఉంటాయి కాబట్టి, ఇలాంటి ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. ఊబకాయాన్ని అనుభవించే వ్యక్తులు గుండె జబ్బులు మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటారు.

ట్రాన్స్ ఫ్యాట్స్, కొలెస్ట్రాల్, ఉప్పు మరియు చక్కెర: ఒకరి ఆహారంలో సంతృప్త మరియు ట్రాన్స్ ఫ్యాట్స్, కొలెస్ట్రాల్, ఉప్పు మరియు చక్కెర అధికంగా ఉంటే, అది గుండె జబ్బులు, మధుమేహం మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి మీకు ఇలాంటి అలవాటు ఉంటే వెంటనే మానేయండి.

ప్రాసెస్ చేసిన ఆహారాలు: ప్రాసెస్ చేసిన ఆహారాలలో చక్కెర మరియు ఉప్పు ఎక్కువగా ఉంటాయి. మీరు ఈ ప్రాసెస్ చేసిన ఆహారాలను ఎక్కువగా జోడించినప్పుడు, అది రక్తంలో చక్కెర స్థాయిలు మరియు రక్తపోటులో అసమతుల్యతను కలిగిస్తుంది. ఫలితంగా ఒకరి శక్తి స్థాయిలు మరియు మానసిక స్థితి బాగా ప్రభావితమవుతుంది.

తక్కువ ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకోవడం: తక్కువ ఫైబర్ మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలను ఎక్కువగా తినే ఎవరైనా మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్ మరియు గుండెల్లో మంట వంటి జీర్ణ సమస్యలతో బాధపడే అవకాశం ఉంది. మీరు తరచుగా జీర్ణ సమస్యలను ఎదుర్కోవడం ప్రారంభిస్తే, అది దీర్ఘకాలంలో పెద్ద సమస్యలకు దారి తీస్తుంది.

రోగనిరోధక శక్తిని పెంచుకోవడం: ఇప్పుడు మనం బలమైన రోగనిరోధక శక్తిని కలిగి ఉండవలసి వస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉండాలంటే రోజూ తగినన్ని పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలి. మీరు జంక్ ఫుడ్, వేయించిన ఆహారం, పిజ్జా మొదలైన వాటిని తీసుకుంటే, ఫలితంగా రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది మరియు మీరు తరచుగా వివిధ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నారు.

ఈ రోజూ నమిలి తింటే మలబద్ధకం, మధుమేహం అన్నీ మాయం

సాధారణంగా చాలామంది మలబద్ధకం సమస్యను తేలిగ్గా తీసుకుంటారు. కానీ ఇది ఇతర అనారోగ్య పరిస్థితులకు కారణమౌతుంది. పరిస్థితి తీవ్రమైతే ప్రమాదకరం కావచ్చు కూడా. అందుకే సకాలంలో ఈ సమస్యకు చికిత్స ఉండేట్టు చూసుకోవాలి. మలబద్ధకం సమస్య నుంచి ఎలా విముక్తి పొందాలో తెలుసుకుందాం..

శరీరంలో సంభవించే వివిధ రకాల అనారోగ్య సమస్యలకు పరిష్కారం చాలావరకూ చుట్టూ ప్రకృతిలో లభించే వివిధ రకాల మొక్కలు, పదార్థాల్లోనే ఉంటుంది. ఇందులో ప్రధానంగా చెప్పుకోవల్సింది తమలపాకుల గురించి. తమలపాకులతో ఆరోగ్యపరంగా చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ఆధునిక జీవన విధానంలో చాలామంది ఎదుర్కొనే మలబద్ధకం సమస్యతో సహా వివిధ రకాల సమస్యల్నించి తమలపాకులు కాపాడుతాయి.

కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారు, తిన్న ఆహారం జీర్ణం కాక ఇబ్బందిపడేవాళ్లు, మలబద్ధకం సమస్య ఉన్నవాళ్లు తమలపాకుల్ని నిర్ణీత పద్ధతిలో తింటే కచ్చితంగా ఈ సమస్యలు దూరమౌతాయి. లేత తమలపాకుల్ని రోజూ 1-2 నమిలి తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎప్పుడైతే జీర్ణక్రియ బాగుంటుందో?.. మలబద్ధకం సమస్య కూడా తొలగిపోతుంది. ఎందుకంటే ఆధునిక జీవన విధానంలో మలబద్ధకం సమస్య ఎక్కువగా కన్పిస్తాంది. దీనికి కారణం జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడమే. వీటి వల్ల జీర్ణక్రియలో సమస్య ఏర్పడి అది కాస్తా మలబద్ధకానికి దారితీస్తుంది.

ఇక చర్మ సంబంధిత సమస్యలతో ఇబ్బందిపడేవారికి తమలపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. ఎందుకంటే ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. తమలపాకుల్ని సాధారణంగా మౌత్ ఫ్రెషనర్‌గా భావిస్తారు. నోటి దుర్వాసనతో బాధపడుతుంటే తమలపాకులతో ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే యాంటీ మైక్రోబయల్ గుణాలు మీ నోటి దుర్వాసనను పోగొడతాయి. అంతేకాదు..పుచ్చు పళ్లు, చిగుళ్ల సమస్యకు కూడా మంచి పరిష్కారం.

ఇక అత్యంత ప్రమాదకరమైన మధుమేహం సమస్యకు కూడా తమలపాకులే పరిష్కారం. తమలపాకులు నమిలి తినడం వల్ల రక్తంలో చక్కెర శాతం నియంత్రణలో ఉంటుంది. తమలపాకులతో కషాయం చేసుకుని కూడా తాగవచ్చు. ఏ రూపంలో తీసుకున్నా మంచి ఫలితాలుంటాయి.

చిన్న వయసులోనే మోకాళ్ల నొప్పి వస్తోందా?

వయస్సుతో పాటు శరీరంలో వివిధ సమస్యలు పెరుగుతాయి. అందులో ఒకటి మోకాళ్ల సమస్య. నేటి కాలంలో 30 ఏళ్లలోపే మోకాళ్లలో సమస్యలతో బాధపడుతున్నారు. మోకాళ్లు త్వరగా బలహీనపడతాయి.

వయస్సుతో పాటు శరీరంలో వివిధ సమస్యలు పెరుగుతాయి. అందులో ఒకటి మోకాళ్ల సమస్య. నేటి కాలంలో 30 ఏళ్లలోపే మోకాళ్లలో సమస్యలతో బాధపడుతున్నారు. మోకాళ్లు త్వరగా బలహీనపడతాయి.

ఈ సమస్య నుండి బయటపడటానికి కొన్ని సహజ నివారణలు ఉన్నాయి. వీటిని అనుసరించడం ద్వారా మోకాళ్లు దృఢంగా ఉంటాయి. అలాంటి సమస్యలతో పోరాడటం సులభం అవుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకుందాం.

ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆరోగ్యకరమైన డైట్ రొటీన్‌ను అనుసరించాలి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం అలవాటు చేసుకోండి.

ఈ పోషకాలతో పాటు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. మోకాలి పనితీరును మెరుగుపరచడానికి మీరు అక్రోట్లను తినవచ్చు. అయితే దీన్ని కూడా పరిమితంగానే తినండి.

శరీరంలో కాల్షియం లోపం ఏర్పడిన తర్వాత, దానిని భర్తీ చేయడం చాలా కష్టం. సహజంగా కాల్షియం అందించడానికి పాల ఉత్పత్తులను తీసుకోవచ్చు. కానీ పూర్తి క్రీమ్‌తో చేసిన వాటిని ఎక్కువగా తినకూడదు. అలాగే, విటమిన్ డి కోసం కొంత సమయం పాటు ఎండలో కూర్చోవాలి.

మీకు సమయం లేకపోతే, మీరు డాక్టర్ సలహాపై సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, కొల్లాజెన్, అమైనో ఆమ్లాలు కలిగిన సప్లిమెంట్లను డైట్ రొటీన్‌లో చేర్చవచ్చు. కానీ దీనికి ముందు, వైద్యుడిని లేదా నిపుణుడిని సంప్రదించండి.

అదీకాకుండా కేవలం డైట్‌కే మాత్రమే ప్రాధాన్యత ఇస్తే సరిపోదు. దానితో పాటు శారీరక వ్యాయామం కూడా చేయాలి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు నిత్యం వ్యాయామం చేయడంతోపాటు కనీసం 30 నిమిషాల పాటు నడవండి.

ఈ 5 పప్పులు గుండెను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతాయి

పప్పులు రోజువారీ వినియోగం అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. పప్పులో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఫైబర్ తీసుకోవడం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, ఎందుకంటే ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

విటమిన్ బి, ఫోలేట్, ఐరన్, మెగ్నీషియం, కాల్షియం వంటి విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటాయి. ఇవి మీ శరీరానికి పోషకాలను అందిస్తాయి. గుండె ఆరోగ్యంగా ఉండేందుకు ఏ పప్పు ఎక్కువ మేలు చేస్తుందో తెలుసుకుందాం.

మసూర్ పప్పు.. మసూర్ పప్పులో ఫైబర్ ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పప్పులో విటమిన్ బి, ఫోలేట్, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మీ జీవితాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలో సహాయపడతాయి.

శనగ పప్పు.. గుండె ఆరోగ్యానికి ముఖ్యమైన మాంసకృత్తులు చనా పప్పులో అధిక మొత్తంలో ఉంటాయి. శరీరం కండరాలను నిర్మించడంలో, మరమ్మత్తు చేయడంలో ప్రోటీన్ సహాయపడుతుంది. శనగ పప్పులో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఫైబర్ తీసుకోవడం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది, ఎందుకంటే ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

పెసర పప్పు.. పెసర పప్పు గుండెకు మంచిది, ఎందుకంటే గుండె ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు ఇందులో ఉన్నాయి. మూంగ్ పప్పులో మంచి మొత్తంలో మెగ్నీషియం, పొటాషియం, ఫోలేట్ , ఫైబర్ ఉన్నాయి, ఇవి గుండె ఆరోగ్యకరమైన పనితీరుకు అవసరం. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ ప్రభావం నుంచి గుండెను కాపాడి, ధమనుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

మూంగ్ తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీని రెగ్యులర్ వినియోగంతో, ధమనుల రక్త ప్రవాహం మెరుగ్గా ఉంటుంది . గుండె కండరాలు బలపడతాయి.

కంది పప్పు.. పప్పులో ప్రోటీన్లు, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల గుండెకు హాని కలగకుండా కాపాడతాయి. ఎల్‌డిఎల్ అంటే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో , హెచ్‌డిఎల్ అంటే మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో టూర్ పప్పు సహాయపడుతుంది.

ఆలివంత పప్పు... గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫోలేట్, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు ఆలివంత పప్పులో ఉంటాయి. ఇది గుండె జబ్బులకు ప్రధాన కారణమైన హోమోసిస్టీన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. అవుపేడ తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది, ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఖర్జూరంతో ఇది కలిపి తినండి

ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నారు. సరైన జీవనశైలి పాటించని కారణంగా 30 ఏళ్లకే ముసలి వాళ్లలా మారిపోతున్నారు. తరచూ అనారోగ్యం బారిన పడుతూ అవస్థలు ఎదుర్కొంటున్నారు. అయితే, ఆరోగ్యంగా ఉండాలంటే.. కొన్ని తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. శరీర శక్తిని పెంచుకోవాలనుకుంటే, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలనుకుంటే.. ఖర్జూరం తప్పక తినాలని సూచిస్తున్నారు నిపుణులు. అంతేకాదండోయ్.. ఖర్జూరంతో పప్పు కలిపి తింటే మరింత బెనిఫిట్ ఉంటుందని చెబుతున్నారు. పోషకాలన్నీ సమృద్ధిగా ఉన్న ఈ రెండూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. చాలా మంది పప్పు, ఖర్జూరం విడివిడిగా తింటారు. అయితే, రెండింటిని కలిపి తింటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. మరి ఆ హెల్త్ బెనిఫిట్స్ ఏంటో ఓసారి చూద్దాం..

విటమిన్ ఎ, బి, ఫైబర్, ఐరన్, ప్రోటీన్, కాల్షియం, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పోషకాలు శనగలు, ఖర్జూరం రెండింటిలోనూ ఉంటాయి. ఈ రెండింటిని కలిపి తినడం వల్ల శరీరానికి శక్తి అందడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వీటిని తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని చెబుతున్నారు.

ఎముకలు బలంగా ఉంటాయి..

శనగలు, ఖర్జూరం రెండూ కలిపి తింటే ఎముకలు దృఢంగా ఉంటాయి. ఈ రెండింటిలోనూ కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. శరీరంలో కాల్షియం పెరిగితే ఎముకలు దృఢంగా తయారవుతాయి. వీటిని రెగ్యులర్ గా తినడం వల్ల కీళ్లకు సంబంధించిన సమస్యలను అధిగమించవచ్చు.

మలబద్ధకం..

ఉదర సంబంధిత సమస్యలు ఎదుర్కొంటుంటే, మలబద్ధకం సమస్య ఉన్నట్లయితే.. శనగలు, ఖర్జూరం ఈ సమస్యను నయం చేస్తాయి. ఈ రెండింటిలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. శనగలు, ఖర్జూరం కలిపి తింటే కడుపు సంబంధిత సమస్యలన్నీ నయమవుతాయి.

రక్తహీనత..

రక్తహీనత సమస్య ఉన్నవారు పప్పు, ఖర్జూరం తినాలి. ఈ రెండింటిలో ఐరన్ ఉంటుంది, ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. రక్తహీనతను సమస్యను తగ్గిస్తుంది.

రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి..

తరచూ అనారోగ్యం బారిన పడటానికి కారణం.. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ. అదే రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉంటే.. ఎలాంటి వ్యాధులు రావు. అందుకే శరీరంలో రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి శెనగలు, ఖర్జూరం తినాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. నిత్యం శనగలు, ఖర్జూరం తినడం వల్ల శరీరంలో రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. నిజానికి, ఈ రెండింటిలోనూ ఐరన్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఈ రెంటినీ కలిపి తింటే మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో అనేక వ్యాధులు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉండొచ్చు. అంతేకాదు.. ఖర్జూరం తినడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది.

డ్రై ఫ్రూట్స్ తింటున్నారా.?

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంత మంచివో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆరోగ్యంగా ఉండాలంటే గుప్పెడన్ని డ్రై ఫ్రూట్స్ తినమని వైద్యులు సూచిస్తుంటారు. శరీరానికి మేలు చేసే ఎన్నో మంచి గుణాలు డ్రై ఫ్రూట్స్‌లో ఉంటాయి. మనలో దాదాపు చాలా మంది డ్రైఫ్రూట్స్‌నే నేరుగా తీసుకుంటారు. లేదా బాదం లాంటి కొన్నింటిని నీటిలో నానబెట్టి తీసుకుంటారు. అయితే డ్రై ఫ్రూట్స్‌ను తేనెలో నానబెట్టి తీసుకుంటే కలిగే ప్రయోజనాలు అధికం అని మీకు తెలుసా.? అవును డ్రై ఫ్రూట్స్‌ను సాధారణంగా తీసుకునే దాని కంటే తేనెలో నానబెట్టి తీసుకుంటే చాలా మేలు అని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ తేనెలో కలిపి తీసుకునే డ్రై ఫ్రూట్స్ ద్వారా ఎలాంటి లాభాలు ఉంటాయి.

తేనెలో ఉండే నేచురల్ షుగర్ శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. డ్రైఫ్రూట్స్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్, తేనెలో ఉండే మంచి గుణాలు కలిసి శరీరానికి కావాల్సిన తక్షణ శక్తిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. దీంతో శరీరం ఎల్లప్పుడూ చురుకుగా ఉంటుంది.

ఎండు ద్రాక్ష ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఎండు ద్రాక్షను తేనెలో కలుపుకొని తీసుకుంటే ఇంకా మేలు జరుగుతుందని మీకు తెలుసా.? అవును తేనెలో కలిపిన ఎండు ద్రాక్షను తీసుకుంటే గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. పొటాషియం, ఫైబర్, ఫినోలిక్ గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

డ్రై ఫ్రూట్స్‌ను తేనెలో కలుపుకొని తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా బాదం, ఖర్జూరం, అంజీర్, ఎండు ద్రాక్ష వంటి వాటిని తేనెలో కలుపుకొని తీసుకుంటే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయులు పెరుగుతాయి. రక్తప్రసరణ మెరుగవుతుంది.

జీర్ణ వ్యవస్థ మెరుగుపడడానికి కూడా తేనె కలిపిన డ్రై ఫ్రూట్స్ ఉపయోగ పడతాయి. డ్రై ఫ్రూట్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుందనే విషయం తెలిసిందే. తేనె కలపి తీసుకోవడం ద్వారా జీర్ణ వ్యవస్థ మరింత ఆరోగ్యకరంగా మారుతుంది.

ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాలతో పోరాడడంలో తేనె ఎంతగానో ఉపయోగపడుతుంది. తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది.

ఇక ఒత్తిడిని తగ్గించడంలో కూడా తేనె కీలక పాత్ర పోషిస్తుంది. తేనె, డ్రైఫ్రూట్స్‌లోని యాంటీ ఆక్సిడెంట్స్ ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్‌ని ఇవి బ్యాలెన్స్ చేస్తాయి. వ్యాధుల నుంచి రక్షిస్తాయి.

ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఈరోజు మాజీ రాష్ట్రపతి డా సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు ను భారత చని అంతా ఉపాధ్యాయ దినోత్సవం గా ఘనంగా జరుపుకున్నారు ఆ మహానీయుని సేవలు భావి తరాలకు ఆయన చేసిన సేవలను ఉపధ్యాయులు విద్యార్థుల కు తెలియజేసారు ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయ వేశధారణలతో చక్కగా ప్రదర్శన లు తరగతిగదిలలో ఇచ్చి ఉపాధ్యాయల మెప్పించగలిగారు ఆట లు పాటలు తో విద్యార్థులు ఉపాధ్యాయుల పండగ లా వేడుకలు జరుపుకున్నారు ప్రధానోపాధ్యాయులు రాణి లలిత ఉపాధ్యాయు దినోత్సవ వేడుకలు సందర్భంగా చిరు జ్ఞాపికలను అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాణి లలిత,ఉపాధ్యాయులు టి.వి.రమణ, సుందరరావు, సత్యవతి, శ్రీదేవి, శ్రీనివాసరావు, లక్ష్మి, బిందు, సుధారాణి, చౌదరి, రూప్సి, పరిత, అర్జమ్మ, రామచంద్ర కిరణ్మయి నోబెల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఏపిటీయఫ్ యుటీయఫ్ తదితర యూనియన్ టీచర్స్ మండలవిద్యా శాఖాధికారి నరేన్ను కలిసి ఉపధ్యాయులు అందరు శుభాకాంక్షలు తెలిపారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

విందరు ప్రకటన నెం. WAT-TRD-07-22-23, తేదీ. 29.08.2023

పని పేరు మరియు ప్రదేశం: బ్యాక్ భారత్ (రకం క్రింద దువ్వాడ, నిపాళవలం & కొత్తవలస స్టేషను అన్ రిజర్వేషన్ చేయుట కొరకు TRD మెటీరియేషన్ పనులు.

టెండరు మొత్తం విలువ: ₹ 61,61,515.90, బయానా: ₹ 1,23,200/-, పని పూర్తి చేయు కాలం: 9 నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 20.09.2023న 1500 గంటలకు

పూర్తి వివరములు & టెండరు రాత్మపత్రాలు లభించు వెబ్సైట్ http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎంజినీర్ (కంట్రోల్) (TRD) PR-538/O/23-24 వాల్తేరు

12వ ఐక్య స్థాయి సంఘ సమావేశాలు

విజయనగరం: ఈనెల 12వ తేదీన జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో కె.రాజకుమార్ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలు నుంచి వరుసగా 1 నుంచి 7 వ స్థాయి సంఘ సమావేశాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

నిరుద్యోగులను నట్టేట ముంచి మోసం చేసిన వ్యక్తి సీఎం జగన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాబ్ క్యాలెండర్ ఎక్కడా అని సీఎం జగన్ రెడ్డిని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ప్రశ్నించారు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ మంగళవారం ఎంపీపీ కాలనీ నమత కళాశాల నుండి ఏఎస్ రాజా కళాశాల వరకు నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ జీవో నెంబర్ 98 రద్దు చేయాలని గ్రూప్ టూ ఉద్యోగాలు వెయ్యి కి పెంచాలని డిమాండ్ చేశారు ఆనాడు పాదయాత్రలో జాబ్ క్యాలెండర్ అంటూ గొప్పగా ప్రకటనలు చేశారు హామీలు కూడా ఇచ్చారు ఇప్పుడు అదే హామీలు ఏమయ్యాయి అంటూ మండి పడ్డారు.

నిరుద్యోగులను నట్టేట ముంచి మోసం చేసిన వ్యక్తి సీఎం జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.

గ్రూప్ వన్ గ్రూప్ టు పోస్టులు వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు నిరుద్యోగులకు న్యాయం చేస్తానని చెప్పి మోసం చేసిన జగన్ రెడ్డి మోసగాడిగా రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడని అన్నారు చంద్రబాబు హయాంలో ప్రతి యేట ఉద్యోగాలు కల్పన నిరుద్యోగ భృతి కూడా ఇచ్చేవారు అని అన్నారు.

రాబోయేది చంద్రబాబు ప్రభుత్వమే అని అన్నారు.

కార్యక్రమంలో జేపీసీ కన్వీనర్ సిద్దు కో కన్వీనర్ పవన్ కుమార్ యాదవ్ భారీగా నిరుద్యోగ యువత అంతా పాల్గొన్నారు.

టీచర్ గా మారిన మేయరమ్మ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా అరిలోవలోని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలను మంగళవారం నగర మేయర్ గొంగాని హరి వెంకట కుమారి సందర్శించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ విద్యార్థులను చూడగానే నాటి టీచర్ గా పని చేసిన అనుభవాలను గుర్తు తెచ్చుకొని పిల్లలకు పాఠాలు చెప్పాలనే కుతూహలంతో టీచర్ గా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. నేటి బాలలే రేపటి పౌరులని మంచి సత్ప్రవర్తనతో విద్యాభోధనలు నేర్చుకోవాలని, ఎల్లప్పుడు తల్లిదండ్రులు, గురువులు పట్ల వినయ విధేయతలతో ఉండాలన్నారు. టీచర్స్ డే సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన దేశ సేవను విద్యార్థులకు మేయర్ వివరించారు.

వై.వి.సుబ్బారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన అవనాపు విక్రమ్ భావన దంపతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ గౌ॥ వై.వి.సుబ్బారెడ్డిని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డి.సి.ఎం.ఎస్) వైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన గారు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ గారు విశాఖ సర్క్యూట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసారు. డిసిఎంఎస్ లో జరుగుతున్న వ్యాపార లావాదేవీలు, వివిధ విద్యా సంస్థలు, ప్రభుత్వ వసతి గృహాలకు డిసిఎంఎస్ నుంచి సరఫరా జరుగుతోన్న ఉపకరణాలు, నిత్యావసరాలపై వై.వి.సుబ్బారెడ్డి గారు డిసిఎంఎస్ వైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన గారితో ముచ్చటించారు. అలాగే జిల్లాలో రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం దిశగా చేపట్టిన చర్యలపై అవనాపు విక్రమ్‌తో వై.వి.సుబ్బారెడ్డి చర్చించారు.

చంద్రబాబు అండ్ కంపెనీకి తెలిసింది ఇదే!



టిడీపీ అధినేత చంద్రబాబుకు ఐటీ నోటీసుల నేపథ్యంలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి తన విమర్శల దాడి పర్వాన్ని కొనసాగిస్తున్నారు. అధికారం ఉంటే ప్రజలకు సేవ చేయడం ద్వారా నాలుగు కాలాల పాటు చరిత్రలో నిలిచిపోవచ్చని రాజకీయాల్లో ఉన్న వాళ్లు ఆశపడతారని, కానీ చంద్రబాబు అండ్ కంపెనీకి మాత్రం అధికారం ఉంటే యథేచ్ఛగా దోచుకోవడమే తెలుసని పేర్కొన్నారు. అక్రమ సంపాదనను కాపాడుకోవాలంటే తప్పనిసరిగా పవర్ చేతిలో ఉండాలి... బాబు ఆలోచన దీని చుట్టే తిరుగుతుందని తెలిపారు.

"కేంద్రం వద్ద ఐటీ విభాగం ఉంటే భయపడతానా... ఒక్క రోజులో స్టే తెచ్చుకుంటా... ఎన్ని నోటీసులు ఇస్తారో ఇచ్చుకోండి అని గట్టిగా అరవాలనుకుంటాడు. కానీ వార్నింగ్ లైట్ వెలిగి సైలెంట్ అయిపోతాడు. గోల చేస్తే ఇంకెన్ని అక్రమాలు బయటికి తీస్తారో అనే వణుకు నోటికి తాళం వేసింది.

దేశంలోని హవాలా ఆపరేటర్లందరూ చంద్రబాబు కనుసన్నల్లోనే పనిచేస్తారు. వాళ్లవైనా డబ్బుతో పట్టుబడితో తనకున్న పలుకుడితో వారిని విడిపిస్తాడు. షాపూర్జీ పల్లోంజి సంస్థ నుంచి రూ.118 కోట్లు కమీషన్ తీసుకున్నట్లు ఐటీ విభాగం జారీ చేసిన నోటీసులో షెల్ కంపెనీల ప్రతినిధులుగా పేర్కొన్న పేర్లన్నీ హవాలా ఆపరేటర్లవే" అని విజయసాయిరెడ్డి వివరించారు.

ఏయూలో ఘనంగా గురుపూజోత్సవం

సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాల వేసిన వీసీ ప్రసాద రెడ్డి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏయూ ఆర్ట్స్ కళాశాలప్రాంగణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య ఏ.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, కె.శ్రీనివాస రావు, వై.రాజేంద్ర ప్రసాద్, టి.శోభశ్రీ, జ.శశిభూషణ రావు, కె.విశ్వేశ్వర రావు, వి.విజయలక్ష్మి, డీన్‌లు, విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ఏయూ ఉన్నతాధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, ఉద్యోగులు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

"స్పందన" కార్యక్రమానికి 35 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కారంచదలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ కేపీ మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. "స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 35 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు మరియు కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులుసమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ గారు సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (డ్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, డి.సి.టి.సి డిఎస్పీ పి.శ్రీనివాసరావు ఎస్సై డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నగరంలో మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె 6వ జోన్ 69, 70వ వార్డుల పరిధిలోని నాతయ్యపాలెం, పీలా నగర్, తుంగ్లాం, త్రామిక నగర్, ఎల్ వి నగర్, 38 బస్ స్టాప్ వెనుక తదితర ప్రాంతాలలో పిసి రోడ్లు, సీసీ కాలువలు, ఎస్ డబ్ల్యూ డ్రైన్ లు, బిటి రోడ్లు, బరియల్ గ్రౌండ్ తదితర అభివృద్ధి పనులకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఆయా వార్డ్ కార్పొరేటర్లు కాకి గోవింద రెడ్డి, ఉరుకూటి రామచంద్రరావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 69, 70వ వార్డులలో ఇప్పటికే చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 69వ వార్డ్ లో సుమారు రూ.278.18 లక్షల వ్యయం తో పనులకు, అలాగే 70వ వార్డులో సుమారు రూ.56.50 లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, త్వరలో విశాఖ నుండి పరిపాలన కొనసాగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఇదే జరిగితే విశాఖ నగరం మరింత అభివృద్ధి చెంది ఎంతోమందికి వెళ్లి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమని, విశాఖ అభివృద్ధి వైఎస్సార్సీపీ పార్టీతోనే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు భాగస్వాములు కావాలని అనకాపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే.వి.మురళీకృష్ణ కోరారు. స్థానిక దాడి ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఇంజనీరింగ్ కళాశాల (డైట్) లో నసా ముక్త భారత్ అభియాన్ (డ్రగ్స్ ఫ్రీ ఇండియా) కార్యక్రమం. డైట్ కళాశాల సెనెట్రంతో బ్రహ్మకుమారీస్ అధ్వర్యంలో డైట్ కళాశాల సెమినార్ హాలులో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మద్యం, గంజాయి వంటివి సేవించడం వలన మానసికంగా కుంగిపోయి జీవితం నాశనం అవుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు అలవరచుకోవద్దని, వాటి వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. అలాగే మీ కళాశాల పరిసరాల్లో గానీ, బయట ప్రాంతాలలో ఎటువంటి డ్రగ్స్ వినియోగం కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం. అందిన వెంటనే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. అలాగే మత్తుపదార్థాల నివారణకు సంబంధించి అన్నివర్గాల వారికి అవగాహన కల్పించేందుకుగాను అనకాపల్లి జిల్లాలో 138 అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ అరికట్టేందుకు గాను ఆపరేషన్ పర్వతన అనే కార్యక్రమం. ప్రారంభించామన్నారు. గంజాయి రవాణాను అరికట్టేందుకు జిల్లలో నాలుగు పర్మనెంట్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు నిర్మూలనకు తగిన చర్యలు చేపట్టనున్నారు.

దీనిలో భాగంగా అక్కడ భూములో గంజాయి సాగు చేస్తున్న రైతులకు అవగాహన కల్పించి వారు కాఫీ, వరి వంటి తదితర పంటలు సాగు చేసుకొనేలా వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే మీరంతా మీ భవిష్యత్ కార్యాచరణ ముందే రూపొందించుకొని మీరు అనుకున్న లక్ష్యాలకు చేరుకొని మంచి భవిష్యత్కు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, యాజమాన్యాన్ని, బ్రహ్మకుమారీలను ఎస్పీ మురళీకృష్ణ అభినందించారు. డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ మా కళాశాలలో విద్యతో పాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎదరూ మత్తు పదార్థాల వైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉండేలా ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే గ్రామాల్లో కూడా ఎన్ ఎస్ ఎస్ ద్వారా డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సచిన్ బాయ్,డిఎంహెచ్ వో డాక్టర్ హేమంత్, ఏపి యాంటి డ్రగ్స్ కన్వీనర్ సురేష్ జాతా, బ్రహ్మకుమారి శివాలీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 18 ఫోన్ కాల్స్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ఫోను ద్వారా తెలియజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా ఉదయం 10:30 గంటల నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి 18 మంది.. సంక్రమ పథకాల లబ్ధి, విద్య, ఉపాధి, భూ సర్వే, భూ సమస్యలు, వంటి సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి జిల్లా కలెక్టరుకు నేరుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నమన్నారు. ఫోన్ ద్వారా తెలియజేసిన 18 మంది వ్యక్తుల సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందన్నారు.

ఈ సమస్యలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో జేఎన్ఎస్ శ్రీనివాసు వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వర్షాకాలంలో పిల్లలకు సీజనల్ వ్యాధులు రాకుండా శ్రద్ధ తీసుకోవాలని అనకాపల్లి ఎంపీపీ గొల్లి సూరిబాబు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని తగరంపూడి సచివాలయం పరిధిలో ఉన్న మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను ఆయన సందర్శించారు. ఎంపీపీ సూరిబాబు ముందుగా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి విద్యార్థుల నుం ప్రశ్నలు వేసి సమధానాలను రాబట్టారు. అలాగే మిడ్ డే మిల్స్ రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. పిల్లలందరికీ రుచికరమైన భోజనం పట్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదిగిరి అప్పారావు, వైసీపీ అయితా నాంది రాము, వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు ,ఎంపిటిసి రాపేటి వెంకటేష్, గ్రామ వైఎంఆర్సిపి పార్టీ అధ్యక్షులు యన్నంపెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మరణించిన పాడి రైతు కుటుంబానికి విశాఖ డెయిరీ ఆర్థికసాయం

రావికమతం, (విశాఖ సమాచారమ్): విశాఖ డెయిరీ ఎప్పుడు పాడి రైతు కుటుంబాలకు అండగా వుంటుందని సర్పిపట్నం యూనిట్ మేనేజర్ సిహెచ్.సత్యన్నారాయణ తెలిపారు. ఇటీవల రావికమతం మండలం , కొత్తకోట బల్క్ కూలర్ కు సంబంధించి Mpac గంపవానిపాలెం-2 రైతు పంచాడ దాలినాయుడు మరణించడం తో ఎస్సిఐ గ్రూప్ ఇన్సూరెన్స్ నగదు 1లక్ష రూపాయలు అతని భార్య పంచాడ వెంకట సత్యవతి కి మేనేజర్ ఆధ్వర్యం లో గంపవాని పాలెం సర్పంచ్ రొంగల రామకృష్ణ చేతులు మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ డైరీ సంక్షేమ కార్యక్రమాలు మరియు శైలజ గడ్డి వాడకం పశు దాణా వాడకం మరియు పాడి పశువుల పెంపకంలో మెలుకువలు గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ ఈశ్వరావు , గ్రూపు లీడర్ రొంగల దేముడు , వేతన కార్యదర్శి రొంగల శ్రీను , గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు..

నేక్ సంస్థ ద్వారా ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచితశిక్షణ

నేక్ ఏ.డి. ఎస్.వి.ఎస్.ఎస్. రవికుమార్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు ఎలక్ట్రీషియన్ కోర్సులో 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద ఎలక్ట్రీషియన్ కోర్స్ లో ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తము నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ తెలిపారు. అభ్యర్థులు 10 వ తరగతి పాస్తై 15 సం. నుండి 45 సం.ల వయసు కలవారే ఉండాలన్నారు. సుమారు 2 నెలలు శిక్షణా కాలం ఉంటుందని తెలిపారు. 60 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మాకవరపాలెం "నేక్" శిక్షణా కేంద్రంలో శిక్షణ, స్టైపెండ్ ఉచితముగా అందజేయబడుతుందన్నారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వుంటుందని శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేటు సెక్టారులలో) ఉపాధి కల్పించబడునని ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని వివరించారు.

ఆశక్తి గల అభ్యర్థులు 7780275922 లేదా 9394885164 ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు.

టిడిపి కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంలోని టీడీపీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని ముందుగా మాజీ రాష్ట్రపతి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులను ఆయన సత్కరించారు. దేశ ప్రథమ ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు.వారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, బొడ్డేడ జోగి నాయుడు, పోలారపు త్రినాథ్, పచ్చి కూర రాము, తలారి కాశి నాయుడు, బద్రినాథ్,సూరి సతీశ్ కుమార్, ఆకుల నానాజి, చధరం శివ అప్పారావు, కరణం పవన్ కుమార్, బొడ్డేడ శ్రీనివాసరావు, జగన్నాథ రావు, నందిన సునీల్ కుమార్, గైపురి త్రిమూర్తులు,భాను చంద్ర, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ దార్శనికతకు ఇదే నిదర్శనం.. డిజిటల్ నైపుణ్యాన్ని మెరుగుపర్చేందుకు 'మెటా'తో భాగస్వామ్యం

విద్యార్థులకు సాంకేతికతతో కూడిన విద్యను అందించేందుకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలకు నాంది పలికిన విషయం తెలిసిందే. డిజలైజేషన్‌లో భాగంలో పలు కీలక చర్యలు చేపట్టింది. తాజాగా.. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్మాల్ బిజినెస్ డెవలప్‌మెంట్ విద్యార్థులకు డిజిటల్, స్కిల్ ఎడ్యుకేషన్‌ను అందించడానికి మెటాతో భాగస్వామ్యం కానున్నాయి. భారత ప్రభుత్వానికి చెందిన కీలక విద్యాసంస్థలతో మెటా కంపెనీ మధ్య సోమవారం (ఎంఓయూ) ఒప్పందం కుదిరింది. 'మెటా. NIESBUD, AICTE, CBSEల మధ్య మూడు లెటర్స్ ఆఫ్ ఇంటెంట్ మార్పిడి జరిగింది. ఈ సందర్భంగా భాగస్వామ్యాల వివరాలను తెలియజేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భాగస్వామ్యంతో మెటా, AI, VR సామర్థ్యంతో CBSE పాఠశాలల అనుసంధానం పెరుగుతుందని, ఇది సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా పెంచుతుందని పేర్కొన్నారు. కెపాసిటీ బిల్డింగ్ కోసం ఏఐసీటీఈతో కలిసి మెటా పనిచేస్తుందని మంత్రి తెలిపారు. NIESBUDతో భాగస్వామ్యంతో 5 లక్షల మంది పారిశ్రామికవేత్తలకు పచ్చే 3 సంవత్సరాలలో మెటా ద్వారా డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. 7 ప్రాంతీయ భాషలలో మెటా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి వర్ధమాన, ఇప్పటికే ఉన్న వ్యవస్థాపకులకు డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా న్యూఢిల్లీలో మెటా సహకారంతో 'ఎడ్యుకేషన్ టు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్: ఎంపవరింగ్ స్టూడెంట్స్, ఎడ్యుకేటర్స్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్స్' కార్యక్రమాన్ని విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రారంభించారు. స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌తో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి సమక్షంలో ఎంఓయూపై సంతకాలు చేశారు. యువకులను వారి విద్యాపరమైన పునాదిని అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలుగా మార్చడానికి ప్రేరేపించే యాత్రను పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రాథమిక లక్ష్యం అని కేంద్ర మంత్రి ప్రధాన్ వివరించారు. భారతదేశాన్ని ప్రపంచానికి నైపుణ్య రాజధానిగా మార్చడం, మన అమృత్ పీఠిని శక్తివంతం చేయాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దార్శనికతకు ఇది నిదర్శనమని తెలిపారు.

ఎడ్యుకేషన్ టు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ భాగస్వామ్యం అట్టడుగు స్థాయికి డిజిటల్ నైపుణ్యాన్ని తీసుకెళ్తుందని, టాలెంట్ అత్యున్నత సామర్థ్యాలను పెంపొందిస్తుందని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. విద్యార్థులు, యువత, శ్రామికశక్తి, సూక్ష్మ పారిశ్రామికవేత్తలను భవిష్యత్ సాంకేతికతలలో అనుసంధానం చేసి అమృత్ పీఠంలో మారుస్తుందన్న మంత్రి ఈ కార్యక్రమాన్ని గేమ్ ఛేంజర్‌గా పేర్కొన్నారు. కొత్త-యుగం సమస్య పరిష్కారాలు-వ్యవస్థాపకుల లక్ష్యాన్ని వివరించారు.

NEPకి అనుగుణంగా, CBSE, AICTE, NUESBUDలతో మెటా భాగస్వామ్యం అనంతమైన అవకాశాలకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని MoS రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. క్లిష్టమైన డిజిటల్ నైపుణ్యాలతో జనాభాను సన్నద్ధం చేయడం, సూక్ష్మ పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపారాలను బలోపేతం చేయడంతో ఉపాధి అవకాశాలను పెంపొందిస్తుందని తెలిపారు. దేశాన్ని మార్చేందుకు యువతను సన్నద్ధం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, తద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారు విజయం సాధించేందుకు కీలకపాత్ర పోషిస్తారని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.

సెప్టెంబర్ 6న రామనారాయణంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీ రామనారాయణం పుణ్యక్షేత్రంలో సెప్టెంబర్ 6వ తేదీన కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని ఎన్ఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు కూచిపూడి నృత్య ప్రదర్శనలో 9వ తరం వారు అయిన పద్మశ్రీ డాఎ చింతా రవిబాలకృష్ణ శిష్య బృందం వారిచే కృష్ణుంవందే జగద్గురుం నృత్యరూపకం ప్రదర్శించబడుతుందని అన్నారు. ఏడో తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ సుగ్రీవ గౌశాలనుండి పద్మ శ్రీ కృష్ణునికి పాలాభిషేకం మరియు సాయంత్రం 6 గంఎలకు విశేష పూజలు అనంతరం ఉట్టు కొట్టు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. కావున భక్తులు పై పూజలలో మరియు ఉట్టుకొట్టే మహోత్సవంలో కూడా పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలిచికొని మరియు శ్రీ కృష్ణుని మరియు గోమాతలుఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించగలరని ఎన్ ఎస్ ఎస్ ట్రస్ట్ సభ్యులునారాయణం శ్రీనివాస్ కోరారు.

గొన్న కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా మంగళవారం గొన్న కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా అతని పురస్కారాన్ని నిర్వహించారు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ఆట పోటీలు నిర్వహించారు. గెలిచిన ఉపాధ్యాయులకు బహుమానాలు అందజేశారు. అచార్యులను మరియు విభాగ అధిపతులను పురస్కరించారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల సెక్రటరీ గొన్న హెంచాండ్ నాయుడు గారు మాట్లాడుతూ అజ్ఞాన అనే అంధకారాన్ని తొలగించి విజ్ఞానమనే వెలుగును ప్రసాదించే మధ్యదర్శి ఉపాధ్యాయులు అని తెలియజేశారు. తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉందని సర్వేపల్లి రాధాకృష్ణ గారు చెప్పిన వాక్యాలు ఎంతో నిజమని తెలిపారు. ఉపాధ్యాయులు మనకు బోధించడమే కాదు... మనకు మంచిదో చెడేదో నేర్పి సమాజంలో మనల్ని ఒక మంచి వ్యక్తిగా తీర్చిదిద్దుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి ఎస్ ఎన్ మూర్తి , విభాగ అధిపతులు, అచార్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల వ్యక్తిత్వాన్ని వికశింపజేయాలి

విజయనగరం: విద్యార్థుల్లో వ్యక్తిత్వాన్ని వికశింపజేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులు దేనిని అమె స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని ఆడిటోరియంలో గురుపూజోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజైన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఏళ్లలు ఎక్కువ సమయం బడిలోనే గడుపుతారని, వారిలో ప్రతిభ, నైపుణ్యం గుర్తించే అవకాశం ఉపాధ్యాయులకే ఉంటుందని పేర్కొన్నారు. పిల్లల్లో దాగివున్న నైపుణ్యాన్ని గుర్తించి పదును పెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి, ఇతరులకు స్ఫూర్తినిచ్చేందుకు, టీచర్స్ డే సందర్భంగా ప్రభుత్వం ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. సన్మాన గ్రహీతలను కలెక్టర్ అభినందించారు. వారి కృషి, అంకిత భావాన్ని ప్రశంసించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని అన్నారు. గత నాలుగేళ్లుగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదన్న లక్ష్యంతో, ప్రభుత్వం అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, విదేశీ విద్య దీవెన లాంటి పథకాలను అమలు చేస్తోందని అన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నాడు-నేడు పరకు హెచ్చించడం తదితర కార్యక్రమాలు విద్యార్థుల ప్రగతి కోసం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల జీవితాలను సమున్నతంగా తీర్చిదిద్దెందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కంటి మహనీయులు ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

జిల్లాలోని 71 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి, ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆంగ్లభాష ప్రావీణ్యం ఉన్న నలుగురు ఉపాధ్యాయులను కూడా ఈ ఏడాది తొలిసారిగా సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, జెడ్పీ సీఈవో కె .రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వర రెడ్డి, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.టి. నాయుడు, ఉప విద్యాశాఖ అధికారులు బ్రహ్మజీ, వాసుదేవరావు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగస్ట్ 26 మరియు 27 తారీఖుల్లో 35 శతకములు ఆవిష్కరించిన సాహితిప్రియులు

తెలుగుభాషకి గుర్తింపు కరువు అనుకుంటున్న తరుణంలో ఇటివల ఆగస్ట్ 26 మరియు 27 తారీఖుల్లో పద్యానికి బ్రహ్మరథం పడుతూ దాదాపు 200 వందల మంది కవులు, కవయిత్రులు, సాహితీప్రియులు, అవధానులు, శతావధానులు, పద్యములో లబ్ధ ప్రతిష్టులు, శతకకర్తలు, మరెందరో సాహిత్యం కోసం కృషిచేస్తున్న మహామహులవంటి తానా సాహిత్యవిభాగం అధ్యక్షులు డా. తోటకూర ప్రసాద్ గారు, తానా పశ్చిమోత్తర విభాగ కార్యదర్శి శ్రీశ్రీనివాస అబ్బూరి గారు , సినీ దర్శకులు వీ ఎస్ ఆదిత్య గారు, ప్రముఖ సంగీత దర్శకులు శ్రీనేమాని పార్థసారథి గారితో పాటు ఎంతోమంది పసిద్ధ పండితులతో మహాసభలు జరిగాయి.

మంథని పద్య కూటమి పద్యగురువు శ్రీకొల్లారపు ప్రకాశరావు శర్మ గారు మరియు అనంతచ్ఛందం కూటమి పద్యగురువు శ్రీతోపెల్ల బాలసుబ్రహ్మణ్య శర్మగారు సంయుక్తంగా నిర్వహించిన ఈ "తెలుగు సాహిత్య గ్రంథోత్సవం" మహాసభ పద్యానికి కట్టిన బ్రహ్మోత్సవం అని చెప్పవచ్చు.

ఒక్క పుస్తకం ఆవిష్కరించడం గగనమనుకునే రోజుల్లో, ఈ రెండు రోజుల సభలో 35 శతకములు ఆవిష్కరింపబడటం విశేషం. అందులో పద్యశిక్షణ, పద్యకావ్యములు, భక్తి ముక్తి ప్రపత్తులతో అధ్యాత్మిక చింతన పెంపొందించే రచనలు ఉండటం ముదావహం. ఈ కవులలో 17 సంవత్సరములు శతావధాని భరతశర్మ గారి దగ్గరనుంచి 82 సంవత్సరముల మంథని రాజవరం హరికిషన్ గారు అదే ఉత్సాహంతో శతక రచన చేయటం గమనించదగ్గ విషయం. "పద్యమేవ జయతే" అన్న నినాదం అడుగడుగున మర్మోగింది. దాదాపు 70 మంది పైగా కవులు మరియు అవిష్కర్తలను ఘనంగా సన్మానించారు. కొన్ని శతకములకు "తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్" కూడా గుర్తింపు అదే వేదిక పై అవార్డుల ప్రదానం చేయడం కూడా గమనించవచ్చు.

ఇదేగాక పద్య సాహిత్య రంగంలో కృషి చేస్తున్న తొమ్మిదిమంది ప్రముఖులకు పురస్కారాలు అందించబడ్డాయి.

1. కొల్లారపు ప్రకాశరావు శర్మ - సాహితీత్రి మరియు 'ఛందో ట్రోణ'
2. ముద్దు రాజయ్య - 'అవధాన భీష్మ'
3. డా. తోటకూర ప్రసాద్ - 'సాహిత్యార్జవ సుధాకర'
4. మిరియాల దిలీప్ (చందం సాఫ్ట్వేర్)-'ఛంద సాంకేతిక ప్రవర్తక'
5. రంగి సత్యనారాయణ -' గీర్వాణ భాషా రసజ్ఞ'
6. వేగరాజు శ్రీరామ్ గారు- 'సాహిత్య వదాన్య శేఖర' 'ఛందః పద్య కవి శ్రేష్ఠ'
7. కంది శంకరయ్య గారు- 'పద్య వశంకర'
8. ఆత్రేయపురం పాండురంగ విఠల్ ప్రసాద్ గారు - 'కవి కుంజర'
9. తోపెల్ల బాలసుబ్రహ్మణ్య శర్మ - 'ఛందో బ్రహ్మ'

ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి అనేకమంది సాహితీప్రియులు వీక్షించగ, నిరంతర కరతాళధ్వనుల మధ్య ఎల్ బీ నగర్, బైరామల్ గూడా హరిహర అయ్యప్ప దేవాలయం ప్రాంగణం లో చదువుల తల్లికి పద్య నీరాజనం జరిగింది.

భరణికం సచివాలయం ప్రారంభోత్సవానికి

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం భరణికం సచివాలయం బుధవారం ఉదయం 9.30నీ .. లకు ప్రారంభోత్సవానికి పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్యఅతిథి గా విచ్చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ సైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనువాస్ , జడ్పిటిసి పి ఎస్ రాజు, వైస్ ఎంపీపీ లు మండల అధికారులు పాల్గొందురు.కావున మండలంలో సర్పంచ్ లు ఎంపీటీసీలు , మండల పార్టీ ముఖ్య నాయకులు నామినేటెడ్ పదవులలో వున్న నాయకులు జే సి ఎస్ సచివాలయ కన్వీనర్లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు కార్య కర్తలు తప్పక హాజరు కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ లీడరు భరిణికం సూపర్ సర్పంచ్ పెదిశెట్టి శేఖర్ కోరుచున్నారు.

డైట్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరిగింది. . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా , దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.శ్రీ సుధ విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు .సుధ మాట్లాడుతూ భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియచేసారు . భారతదేశంలో ప్రతీ సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు అని .సమాజమును మంచిగా మార్చే శక్తి టీచర్ కే ఉంది , టీచింగ్ ప్రొఫెషన్ ఇస్ ది నోబుల్ ప్రొఫెషన్ అని గర్వంగా తెలియచేసారు. పాశ్చాత్య దేశాల కంటే మన భారతదేశములో ఉపాధ్యాయులు ఏమి ఆశించకుండా విద్యను బోధిస్తారని చెప్పారు. మన దేశ విద్య విధానము పరలోనే మన భారతీయులు అభివృద్ధి చెందిన దేశాలలోని ప్రముఖ కంపెనీ లకు సి ఈ ఓ లు గా పుంటున్నారని తెలిపారు .

కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ గొప్ప ఉపాధ్యాయుల వలన గొప్ప వ్యక్తులు దిగ్గజాలుగా తయారు అవుతారని, భావి పౌరులకు విద్య విజ్ఞానాన్ని అందించే సరైన దిశా నిర్దేశం చేయడం ద్వారా జాతి నిర్మాణములో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు అని అన్నారు .

ఈ సందర్భముగా డైట్ లో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఉపాధ్యాయులకు వెండి పతకాలు , సర్టిఫికెట్స్ , నగదు ప్రోత్సాహాలు అందచేశారు .. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ డాక్టర్. కె.సుజాత సి.ఎస్. సి విభాగాధిపతి, బెస్ట్ రీసెర్చ్ ర్ అవార్డ్ డాక్టర్ పి. పూర్ణ ప్రియ ఈ. సి. ఈ.విభాగాధిపతి, బెస్ట్ లైబ్రరీ యూజర్ అవార్డ్ ను బి . వి.వి వీరాంజనేయులు, కె . సునీత లకు ప్రసాంశాపత్రం తో కూడిన రజత పతకం ను ఇచ్చి సత్కరించారు. ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు నగదు ప్రోత్సాహకాలు అందచేశారుఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు వివిధ విభాగాధిపతులు , బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తే అత్యుత్తమమైనది: భాగ్యలక్ష్మి

పాడేరు, (విశాఖ సమాచారమ్): గిరిజన బిడ్డలు ఉన్నత స్థానంలో నిలవాలని దానికోసం ఉపాధ్యాయులే కీలకం కావాలని పాడేరు శాసనసభ్యులు కోటగుల్ల భాగ్యలక్ష్మి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గిరిజన ప్రాంతంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ అభిషేక్, పాడేరు శాసనసభ్యుల శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గారు ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలందించిన 60 మంది టీచర్స్ కు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ మన మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేయడం అనేది చాలా సంతోషకరమన్నారు. సమాజంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలన్నా... గొప్ప ఉద్యోగాలలో గౌరవం పొందుతున్నారన్న ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సమాజంలో చాలా గౌరవప్రదమైన, బాధ్యతాయుతమైన ఉద్యోగం ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తేనని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించుకోవడం అనేది చాలా సంతోషకరమైన విషయమని భవిష్యత్తు తరాలకు ఉన్నతమైన విద్య అనేది ఎంతో అవసరం దానికి పునాది విద్యార్థుల నుంచే ఉపాధ్యాయులు తీర్చిదిద్దాల్సి ఉంటుందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో పోటి పడాలంటే మన పిల్లలు కూడా ఉన్నతమైన ప్రమాణాలు కలిగిన విద్యను అభ్యసించాలని దీనిలో ఉపాధ్యాయులు కీలకపాత్ర వహిస్తారని విద్యార్థిలో దాగివున్న ప్రతిభ సామర్థ్యాలను వెలికి తీసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే ఉందన్నారు. టీచర్స్ బోధించడమే కాకుండా విద్యార్థుల నుంచి ఆ తరహా ఫలితాలను రాబడినప్పుడే ప్రయోజనాలు చేకూరుతాయని భాగ్యలక్ష్మి చెప్పారు. గిరిజన బిడ్డలంతా ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఉపాధ్యాయులు పాత్ర కీలకమని అదే ఈ ప్రభుత్వం ఆశిస్తుందని తెలిపారు. గిరిజన ప్రాంత బిడ్డలు వేసగుంట వైటీసీలో శిక్షణ పొంది డీఎస్సీగా జీవన ఎంపిక అవడం అనేది నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విద్యతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రవిశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా అచార్యులు,విద్యార్థులు డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆచార్యులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన అభినందన సభలో తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి చదువుతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయాలన్నారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహానుభావులు లోతైన విశ్లేషణతో, తాత్విక దృక్పథంతో భారతీయ సమాజ దార్శనికతను ప్రపంచానికి చాటారని అందుకే అయన ను ప్రపంచ దేశాలన్ని గురుతుల్యు డిగా భావించి గౌరవిస్తున్నారన్నారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవటం మనందరి అదృష్టమన్నారు. మహాత్మాగాంధీ, డా బి ఆర్ అంబేద్కర్ ,మహాత్మా జ్యోతిబా పూలే, మదర్ దెరిస్సా, అబ్దుల్ కలాం లాంటి వారు సమాజాన్ని అధ్యయనం చేసి సమాజానికి ఏది అవసరమో తెలుసుకొని దానిని అందించారు కాబట్టే తరాలు మారిన తరగని వారి ఆలోచనా అస్తి అక్షర బద్ధమై చరిత్రలో నిలిచిపోయిందన్నారు.బుద్ధుడు,అశోకు డు లాంటి వారు రాజ్యాల వదలి మానవత్వమే ముఖ్యమని భావించి ఆ మానవత్వాన్ని అందించే సాధనం విద్య అని గ్రహించి దాని కోసం పాటుపడ్డారని తద్వారా మంచి విశ్వవిద్యాలయాల స్థాపనకు బీజం వేసారన్నారు. వారి కోవలో విద్యార్థులను తీర్చిదిద్దిన మహానుభావుడు డా సర్వేపల్లి రాధాకృష్ణన్ అని వారి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డా అయ్యగారి సీతారత్నం,డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ,డా బూసి వెంకటస్వామి,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య ,డా ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి),డా యల్ గిరీష్ కుమార్ ,పట్నాన ధర్మారావు,మొండి స్వామి, రామారావు పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేరుడు వలసలో నా భూమి- నా దేశం

పాడేరు, (విశాఖ సమాచారమ్): భారత ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఢిల్లీ లో అమృత వనం నిర్మాణం కోసం పాడేరు అసెంబ్లీ లో మట్టి సేకరణ చేస్తున్నామని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు, మంగళవారం నా భూమి-నా దేశం కార్యక్రమం అరకు పార్లమెంట్ జిల్లా పాడేరు అసెంబ్లీ పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ నేరుడు వలస గ్రామంలో ఇంటిఇంటికీ వెళ్లి అమృత వనం నిర్మాణం కోసం మట్టి సేకరణ చేసారు ,ఈ కార్యక్రమంలో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఢిల్లీ లో స్వతంత్ర సమరయోధుల స్మృతి అమృత వనం నిర్మాణం కోసం మట్టి సేకరణ చేయడం,ఈ ప్రాంతాల్లో ఉన్న స్వాతంత్ర్య సమ్మరయోధుల విగ్రహాలు కు నివాళులు అర్పించడం ,పవిత్రమైన మట్టి ని దేవాలయాల్లో ,స్వాతంత్ర్య సమరయోధులు నడయాడిన ప్రాంతాల్లో మట్టి సేకరణ చేయనున్నారు ఈ కార్యక్రమం సెప్టెంబర్1 నుండి15 తేది వరకు చేయనున్నామని తెలిపారు ,ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల పాత్రుడు,యువ మోర్చా కార్యకర్తలు నెరుడువలస గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనీ ఎస్ఐ, ఆర్ఎస్ఐ ల పోలీసు నియామక ప్రక్రియ లో భాగంగా అభ్యర్థులకు దేహ దారుఢ్య పరీక్షలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎస్.ఎల్.పి.ఆర్.బి ఆధ్వర్యంలో నిర్వహించు సైపెండరీ క్యాడెట్ ట్రైనీ ఎస్ఐ, ఆర్ఎస్ఐ ల పోలీసు నియామక ప్రక్రియ లో భాగంగా, విశాఖపట్నం రేంజ్ కు సంబంధించి ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన వారు, 800 మంది అభ్యర్థులకు దేహదారుఢ్య (ఫిజికల్ మెజర్మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సీ) పరీక్షలను కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో విశాఖపట్నం రేంజ్ డీజీజీ శ్రీ ఎస్.హరికృష్ణ ఐపీఎస్, విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి దీపిక పాటిల్ ఐపీఎస్ వారి ప్రత్యేక పర్యవేక్షణలో పరీక్షలు జరిగాయి. లిఖరోజు మొత్తం 800 మంది అభ్యర్థులకు గాను, 614 మంది హాజరయ్యారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరవు అభ్యర్థులు తప్పనిసరిగా పుట్టిన తేదీకి సంబంధించిన,కనీస విద్యార్హతకు సంబంధించిన, కుల ధ్రువీకరణకు సంబంధించిన, ఓపీసీ నాన్ క్రిమిలేయర్ అయితే రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ తర్వాత తీసుకున్న నాన్ క్రిమిలేయర్, అబారిజన్ ఎస్టి అయితే వాటికి సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, అటెస్టేడ్ జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలి.

అభ్యర్థులకు మొదటగా ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన, బయోమెట్రిక్ పరిశీలన అనంతరం ఎత్తు,బరువు కు సంబంధించిన ఫిజికల్ మెజర్మెంట్ పరీక్ష లు నిర్వహించడం జరిగింది.

వాటిలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 1600 మీటర్స్ రన్, తదనంతరం 1600 మీటర్స్ రన్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 100 మీటర్స్ రన్ మరియు లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, నోడల్ ఆఫీసర్ దిలీప్ కిరణ్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఇతర అధికారులు మరియు మినిస్ట్రీయల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

తల్లి, తండ్రి, దైవం గురువు అదే ఉపాధ్యాయుడు.
ఆ తదుపరి నేను భావిస్తున్నది దేశం - దేశ భక్తి.
మనిషిని బాల్య దశ నుంచి తల్లి తండ్రుల తరువాత ఉత్తమ పౌరునిగా తీర్చి దిద్ద గల పాత్ర కేవలం ఉపాధ్యాయునిదే.
ఉపమానాలతో విద్యను బోధించు వాడు ఉపాధ్యాయుడు.
ఎల్లేదలా బోధనకు ఉపక్రమించు వాడు ఉపాధ్యాయుడు.
ఉపన్యాసకుడూ ఉపాధ్యాయుడే.
మనిషిని మంచి మార్గంలో తన ఉపమానాలతో ఉపన్యసిస్తూ, ఉపదేశిస్తూ తీర్చి దిద్దగల సమర్థుడు ఉపాధ్యాయుడే.
మనిషి ఉన్నత స్థితికి చేరుకోవడానికి ఉపాధ్యాయుని పాత్ర కీలకం.
నాడు అంతటా ఉత్తమ ఉపాధ్యులే కానవచ్చేవారు.
నేడు ఉపాధ్యాయ వృత్తికే కళంకం తీస్తున్న వారెందరో అడుగడుగునా కానవస్తున్నారు.
వృత్తి ధర్మాన్ని పాటించే ఉపాధ్యాయులు నేడు అరుదు.
సర్వోత్తముడు మన సర్వేపల్లి జన్మదినమునే ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగనించడం ముదా వహం.

అందరికీ
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలతో
డా. నండూరి రామకృష్ణ
05.09.2023

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో అందుబాటులోకి నైపుణ్యాభివృద్ధి కేంద్రం

తిరుపతి పార్లమెంట్ పరిధి నెల్లూరు జిల్లాలోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణం పూర్తయింది. గతంలో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి విక్రమ సింహపురి యూనివర్సిటీని సందర్శించిన సమయంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపక సిబ్బంది కలిసి స్కిల్ డెవలప్మెంట్ కోసం ప్రత్యేక భవనం అవసరమని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. వెనువెంటనే స్పందించి ఎంపీ గురుమూర్తి అక్కడ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం అవశ్యకత గుర్తించి తన నియోజకవర్గ నిధులనుంచి రూ.23 లక్షలను కేటాయించగా భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వచ్చింది. విశ్వవిద్యాలయాలలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం అందుబాటులో ఉండటం వలన విద్యార్థులు అక్కడే చదువుకొంటూ నైపుణ్యాభివృద్ధి కోర్సులలో శిక్షణ పొందే అవకాశం ఉంటుందని తద్వారా విద్యాభ్యాసం పూర్తవగానే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఎంపీ గురుమూర్తి అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వము విద్య వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని నాడు నేడు ద్వారా విద్యా విధానంలో ఎనలేని మార్పులు తీసుకువచ్చిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు.

ఈ నైపుణ్యాభివృద్ధి కేంద్రం అందుబాటులోకి వచ్చాక ఇప్పటికి సుమారు 30 మంది విద్యార్థులు అకౌంటెంట్, ట్యాలీ కోర్సు శిక్షణ పొంది వివిధ సంస్థలలో ఉద్గోగాలకు ఎంపిక కాబడ్డారని ప్రస్తుతము డేటా ఎంట్రీ, అక్వా కల్చర్ వర్క్ కోర్సులలో శిక్షణ పొందుతున్నారని ప్రత్యేకంగా భవనం కేటాయించడంతో సౌకర్యవంతంగా ఉందని అక్కడి అధ్యాపక సిబ్బంది మరియు వివిధ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు ఎంపీ గురుమూర్తి కి తమ కృతజ్ఞతలు తెలియజేసారు.

అనకాపల్లి జిల్లాని కరువు ప్రాంతంగా ప్రకటించాలి : సిపిఎం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.

జిల్లాలో ఆగస్టు 31 నాటికి ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 81,992 హెక్టార్లుకు 33,939 హెక్టార్లు సాగు నమోదు అయ్యింది. ఖరీఫ్ గడువు ముగుస్తున్న సమయానికి సగం విస్తీర్ణం కూడా పంట నమోదు కాని పరిస్థితి ఏర్పడింది. జిల్లా సగటు వర్షపాతం మైనస్ 19శాతం లోటు వుంది. 24 మండలాలకు అనకాపల్లి, యలమంచిలి, మునగపాక, రాంబిల్లి, అచ్యుతాపురం, కె.కోటపాడు, నాతవరం, నక్కపల్లి, మాకవరపాలెం, పాయకరావుపేట, నర్సీపట్నం మొత్తం 11 మండలాల్లో తీవ్ర వర్షపాతం లోటు వుంది. వరి సాధారణ విస్తీర్ణం 54,584 హెక్టార్లుకు 25,110 హెక్టార్లు నమోదు అయ్యింది. ఉడుపులు ఉడిసిన ప్రాంతాల్లో కూడా వర్షాలు లేక వరినాట్లు ఎండిపోవడం, ఆకులు బీటవారడం వంటివి అన్ని ప్రాంతాల్లో వున్నాయి. ఒక నక్కపల్లి మండలం గొడిచెర్ల రెవెన్యూ పరిధిలో మొత్తం 2200 ఎకరాల వ్యవసాయ భూమి వుండగా ఇందులో సుమారు 1200 ఎకరాల్లో వరిసాగు చేస్తారు. వరిసాగు చేసేందుకు వరినాట్లు వేసి మొత్తం సిద్ధం చేసుకున్న వర్షాలు లేని కారణంగా ఆకులు ఎండిపోవడంతో ఆ ప్రాంతంలో ఒక్క ఎకరం కూడా వరి వేయలేని దుస్థితి నేడు నెలకొన్నది. దీనితో రైతులు దిక్కుతోచక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఈ దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి. భవిష్యత్‌లో కరువు నివారణ చర్యలు చేపట్టేందుకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువలను పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయించాలని, జలాశయ ఆయకట్టు స్థిరీకరించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

"ఆచార్య అవార్డు 2023 " తో డాక్టర్ మణి భూషణ్ సత్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ అధ్వర్యం లో వి సి టెక్ మరియు టాలెంట్ కంప్యూటర్స్ సంస్థల ద్వారా గత 25 ఏళ్లుగా ఎంతోమంది విద్యార్థులకు వివిధ కంప్యూటర్ కోర్స్ లలో శిక్షణ ఇచ్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన సీనియర్ ఫాకల్టీ అయినటువంటి డాక్టర్ మణి భూషణ్ గారికి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రముఖ సంస్థ క్రియేటివ్ ఎంటెర్టైనెర్స్ ఫౌండర్ డైరెక్టర్ అయినటువంటి శ్రీ నన్ మూర్తి గారు "ఆచార్య అవార్డు 2023 " తో ఘనంగా సత్కరించారు . సోషల్ మీడియా స్టేట్ ప్రెసిడెంట్ నన్ మూర్తి మాట్లాడుతూ ఉన్నతమైన విలువలతో , సామజిక సేవతో ఎంతో మంది పేద విద్యార్థులకు సాంకేతికతను దగ్గర చేసే ప్రయత్నంలో, ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి, వేలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ మణి భూషణ్ గారు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా అందుకుని, ఇప్పటికీ వారి సేవలు నిరంతరం విద్యార్థులకు మార్గదర్శిగా ఉంటున్నాయి. అందువలన వారి అజరామర సేవలు గుర్తించి క్రియేటివ్ ఎంటెర్టైనెర్స్ వారు "ఆచార్య అవార్డు " తో సత్కరించుకుంటున్నామని తెలిపారు. వారు నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణకు 365 రోజులు, వారి సేవలు ఎవ్వరైనా వినియోగించుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ మారుతున్నా కాలం తో పాటు సాంకేతిక విప్లవం క్రొత్తపుంతలు తొక్కుతుంది అందరికీ అందుబాటులో కంప్యూటర్ విద్య లేకపోవడం, నైపుణ్యత కలిగిన సేవలు అందుబాటులో లేకపోవడం, విద్యార్థులకు సరైన శిక్షణ లేకపోవడం వలన మంచి ఉపాధిని పొందలేకపోతున్నారు , అందరికీ నాణ్యమైన , విజ్ఞానం తో కూడిన కంప్యూటర్ విద్యను అందించేందు " నేను నేర్చుకుంటా " అనే నినాదం తో ఎంతోమంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ విద్యను అందిస్తు అడ్వాన్స్డ్ కోర్సస్ లో శిక్షణ అందిస్తూ ,ఇప్పటి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ వరకు కూడా అన్ని కంప్యూటర్ కోర్సులు అందుబాటులో ఉంచి , సాఫ్ట్వేర్ రంగం లో ఉత్తమ ఫలితాలు అందిస్తూ , సేవలను కొనసాగిస్తున్నామని అందరు ఈ సందర్భంగా ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందాలని అందుకు 9848418582 నెంబర్ కు కాల్ చేసి రిజిస్టర్ అవ్వాలని అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ ఆచార్య అవార్డు మరింత భాధ్యతను పెంచిందని సంతోషము వెలిబుచ్చారు.

ఈ కార్యక్రమం లో సీఈఓ సీత రామ స్వామి, ఎడిటర్ నీరజ , హీరో ఆదిత్యభూషణ్ , లావణ్య , హేమంత్ , కిషోర్ తదితరులు హాజరయ్యారు.

పండ్ల రసాల ఫ్యాక్టరీలో భారీ పేలుడు

ఇద్దరు మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు

గుజరాత్‌లోని తాపీ జిల్లాలో కొత్తగా నిర్మించిన ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీర్‌పూర్ గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న పండ్లరసాల ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీ పనులు ప్రారంభించే క్రమంలో పేలుడు సంభవించింది. 4.30 గంటలకు ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఫ్యాక్టరీలో యంత్రాలను అమర్చుతుండగా ఓ భాగం పేలింది.

గుజరాత్‌లోని తాపీ జిల్లాలోని ఓ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు ప్రమాదం కారణంగా..ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రిలో చేర్చారు. విరపూర్ గ్రామంలో ఉన్న ఫ్రూట్ జ్యూస్ యూనిట్‌లో సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని పోలీసు అధికారి తెలిపారు. ఐదుగురు కార్మికులు కర్మాగారంలో మెషినరీలను అమర్చుతుండగా, యంత్రంలో కొంత భాగం పేలిపోయిందని పోలీసు అధికారి తెలిపారు.

ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు అని అధికారి తెలిపారు. పేలుడు తీవ్రతకు యంత్రం భాగం మీటర్ల మేర ఎగిరి రోడ్డుకు అవతలివైపున్న పొలంలో పడిపోయిందని స్థానికులు చెబుతున్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో పలువురు గాయపడ్డారు. భవనంలోని వారంతా గాఢ నిద్రలో ఉండగా బిల్డింగ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంతో శిథిలాల కింద పడి ఇద్దరు మృతి చెందినట్లుగా తెలిసింది.. ఇంకా భవనం శిథిలాల కింద చిక్కుకున్న వారిని రెస్క్యూటీం బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు.

మరోవైపు భారీ వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. శనివారం ఒడిశాలో పిడుగుల కారణంగా మృతుల సంఖ్య 12కి చేరింది. 14 మంది గాయపడి చికిత్స పొందుతున్నారు. ఒడిశాలో మూడు గంటల్లో 62,350 పిడుగులు నిరంతరంగా సంభవించాయి. మృతుల్లో నలుగురు ఖుర్దా జిల్లాకు చెందినవారు కాగా, ఇద్దరు బలంగిర్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు.

ప్రతి వ్యక్తి విజయానికి గురువే మూలం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రపంచంలో ఏ ఒక్కరి వ్యక్తి విజయంలోనైనా గురువే ప్రముఖంగా కనిపిస్తారనీ జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. మంగళవారం గుండాల వద్ద గల సచివాలయ సమావేశ మందిరంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. ఏ రంగంలోనైనా ఏ స్థాయిలోనైనా గురువుకు ప్రథమ స్థానం ఉంటుందన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లాలో టీచర్లు బాధ్యతగా పనిచేస్తున్నారని ప్రశంసించారు అయితే అందరూ ఆధునిక పరిజ్ఞానంతో అప్డేట్ అవ్వాలన్నారు. మారుతున్న ఆధునిక కాలంతోపాటు మనము సాంకేతికతను సొంతం చేసుకోవాలన్నారు. పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బి.వి. సత్యవతి మాట్లాడుతూ ఏ రంగంలోనైనా అందరి మదిలో గురువుకు గౌరవ స్థానం ఉంటుందని చెప్పారు. గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరః అని గురువును త్రిమూర్తులతో పోల్చారని చెప్పారు. సమాజం యొక్క మూర్తిమత్వాన్ని తీర్చిదిద్దడం ఒక్క గురువు వల్లే సాధ్యమవుతుందన్నారు.

మన దేశ రెండవ రాష్ట్రపతి, ఆంధ్ర విశ్వవిద్యాలయం కులపతిగా చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 63 మందిని సన్మానించి జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు. బాలబాలికల ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, డిప్యూటీ డిఇఓ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుంకలాంలో అందుబాటులోకి నూతన సచివాలయ భవనం

విజయనగరం: విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గుంకలాంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయం టైప్-2 భవనాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ముందుగా భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొత్తగా నిర్మించి స్టేజ్-2 భవనాన్ని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన వసతులను ఈ సందర్భంగా పరిశీలించారు. అన్ని రకాల సేవలకు నిలయమైన సచివాలయం అందరికీ అందుబాటులో ఉన్న ప్రదేశంలో నిర్మించారని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కడి వారికి సూచించారు. కాపేపు సచివాలయ సిబ్బందితో మాట్లాడిన ఆయన అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. లోపాలేజ సమస్యలను పరిష్కరించే నిమిత్తం గుంకలాంలో రూ.6.8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ను వీరభద్ర స్వామి మీట నొక్కి ప్రారంభించారు.

కార్యక్రమాల్లో గుంకలాం సర్పంచి నాగరాజు, విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ జమ్ము శ్రీను, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఏఈ సంతోష్ కుమార్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ఘనంగా "లక్ష కుంకుమార్చన"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతి సంవత్సరము శ్రీ అమ్మవారి దేవస్థానంలో ముత్తైదువులతో పవిత్ర శ్రావణమాసంలో నిర్వహించే "ఉచిత సామూహిక శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు తేది: 08-09-2023న ఉదయం.. గం..6.30 ని.. నిర్వహించబడును. కావున ఆసక్తి గల భక్తులు దేవస్థాన కార్యాలయంలో లభ్యమగు ధరభాస్తులు పూర్తి చేసి తిరిగి కార్యాలయములో తేది 07-09-2023 లోగా అప్పగించి, పూజకు హాజరు కావలసినదిగా కోరారు.

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి "లక్షకుంకుమార్చన" శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో "లక్ష కుంకుమార్చన" ప్రత్యేక పూజ మంగళవారం ఉదయం 8.00 గం..ల నుండి ఉదయం 11.00 గం.ల వరకు నిర్వహించుట జరిగినది.

ఈ ప్రత్యేక పూజ ప్రతీ నెల మొదటి మంగళవారం నిర్వహించబడును రూ. 10,000/-లు చెల్లించిన యెడల వారితరపున నలుగురు దంపతులను ఈ ప్రత్యేక పూజకు అనుమతించబడును .ఈ పూజకు కావలసిన పూజా సామాగ్రిని దేవస్థానం వారే శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి స్వర్ణ పుష్పములతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం. 7.00 గం..ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించుట జరిగింది.

ఈ పూజ యొక్క రుసుము రూ.1116/-. ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును. ఈ పూజలో 08 ఉభయదాతలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిణి కె. శిరీష, మరియు ధర్మకర్తలు ఏం. ధనలత, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు, వేదపండితులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్లో ఉచిత వైద్య శిబిరం

విజయనగరం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులకు, కలెక్టరేట్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. నెల్లిమర్ల మిమ్స్ ఆధ్వర్యంలో, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు వందమందికి పైగా ఉద్యోగులు ఈ శిబిరానికి హాజరై, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు చేశారు. వైద్య సలహాలు అందించారు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డియార్వో ఎం.గణపతిరావు సందర్శించారు. వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు మిమ్స్ వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

రసమాధురి

స్థాపితం : 1994

Regd. 292/2022, విశాఖపట్టణం.

ఫోన్ : 9849069795 / 9493188940

"గ్రంథావిష్కరణ సభ"

వేదిక : జిల్లా పౌర గ్రంథాలయం, హాల్ - 2
ద్వారకానగర్ బి వి కె కళాశాల ఎదురుగా

తేదీ & సమయం : 06-09-2023, సా॥ 6 గం॥లకు

ఆంధ్రప్రదేశ్ లో
కమలవికాసం ఎప్పుడో....!? అవసరం

రచయిత : శ్రీ నూకల సూర్యప్రకాష్

ముఖ్య అతిథి : శ్రీ పాకలపాటి రఘు వర్మగారు, MLC.
ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు

విశిష్ట అతిథి : ఆచార్య ఏ. ప్రసన్న కుమార్ గారు,
రిటైర్డ్ రెక్టార్, ఆంధ్రవిశ్వ విద్యాలయం, విశాఖపట్నం

సభాధ్యక్షులు : శ్రీ పేరాల సీతారామ ప్రభు
వ్యవస్థాపక అధ్యక్షులు, రసమాధురి

గ్రంథావిష్కరణ : శ్రీ సూరంపూడి వీరభద్రరావు గారు
అధినేత మరియు సంపాదకులు, విశాఖ సమాచారం

గ్రంథ సమీక్ష : శ్రీ తురగా శ్రీరామ్ గారు
ప్రముఖ రాజకీయ విశ్లేషకులు

అభినందనలు : శ్రీ గాదె బాలగంగాధర్ తిలక్
శ్రీ కె. రామచంద్రమూర్తి
శ్రీ ఏ. భాస్కరరావు
శ్రీ యు.యస్.వి. శర్మ

రచయిత స్పందన: శ్రీ నూకల సూర్యప్రకాష్

సభా వ్యాఖ్యాత : శ్రీ భాగవతుల శంకర నీలు

అందరూ ఆహ్వానితులే

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776